## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:23 | శనివారం అక్టోబర్ 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# నిఘా నీడలో ఢిల్లీ.

## అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా

- దిల్లీలో భారీ ఆందోళనల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత.
- 20 వేల మందికి పైగా పోలీసు, పారామిలిటరీ బలగాల మోహరింపు.
- అమిత్ షా అపాయింట్‌మెంట్లు, పర్యటనలు రద్దు.
- జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అనుమతి నిరాకరణ.
- సీసీటీవీ, ఫేషియల్ రికగ్నిషన్‌తో నిఘా.
- 57 మెట్రో స్టేషన్ల మూసివేతకు పోలీసుల ప్రతిపాదన.

సీఈసీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ , ప్రతిపక్ష ఇండియా కూటమి దిల్లీలో భారీ ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో కఠిన భద్రతా చర్యలను అమలు చేస్తున్నారు. కేంద్రం 20వేలకు పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించింది.





2లో▸

## 'నిరసనల్లో మహిళా పోలీసులపై లైంగిక వేధింపులు':
## కేంద్రం సంచలన ఆరోపణలు



ఎన్నికల సంఘం ప్రధాన కమిషన్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్ష ఎంపీలు కొన్నిరోజులుగా దిల్లీలో నిరసనలు చేపడుతున్నారు. ఆ నిరసనలకు ఎలాంటి అనుమతి లేదని, అవి చట్టవిరుద్ధమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం సుప్రీంకోర్టు కు తెలిపారు. ఈ ఆందోళనల సమయంలో విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది లైంగిక వేధింపులకు గురై.. గాయపడ్డారని ఆరోపించారు . పోలీసు సిబ్బందిని మాటలతో దూషించారని, అయినా వారు బాధ్యతాయుతంగానే వ్యవహరించారని పేర్కొన్నారు.

## తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక

- తెలంగాణలో ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో కీలక మార్పులు.
- నివాస అపార్ట్‌మెంట్ల ఎత్తు పరిమితి 18 నుంచి 24 మీటర్లకు పెంపు.
- 24 మీటర్లకు మించిన భవనాలకు ఫైర్ టవర్ తప్పనిసరి.

2లో▸

## రిజర్వేషన్ల అంశం..
## రేపు క్యాబినెట్ కీలక భేటీ

- చంద్రబాబు అధ్యక్షతన శనివారం ఏపీ కేబినెట్ భేటీ.
- ఉదయం 11 గంటలకు సచివాలయంలో సమావేశం.
- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై చర్చ.
- బీసీలకు 34% రిజర్వేషన్ల పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు.



2లో▸

# 'జీవో 59'
## దరఖాస్తుదారులకు గుడ్ న్యూస్



హైదరాబాద్: జీవో 59 (+శీ 59) దరఖాస్తుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 500 గజాల లోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మెమో నంబర్ 48030 పేరిట కలెక్టర్లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జీవో 59 అమలులో అక్రమాలకు తావు లేదని.. నిబంధనల మేరకు నిర్ణయాలు ఉంటాయని పొంగులేటి పేర్కొన్నారు. గతంలో జీవో 59లో అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కన్వేయన్స్ డీడ్స్ కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఉద్దేశించిందే జీవో 59.
ఎర్రవల్లిలో అసైన్డ్ ల్యాండ్స్ ఉంటే పేదలకు ఇస్తాం
ఎర్రవల్లిలో సర్వే కోసం మరోసారి నోటీసులు ఇచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## క్షణికానందం కోసం అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవద్దు



2లో▸

హైదరాబాద్: నగరంలోని ట్యాంక్‌బండ్‌తో పాటు ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు వద్దని ప్రజలకు హైదరాబాద్ సీపీ సజ్జనర్ విజ్ఞప్తి చేశారు. సంతోషంగా నిర్వహించుకోవాల్సిన వేడుకలు కుటుంబాలకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు.

### జగన్‌కు వచ్చే క్రిమినల్ ఆలోచనలు
## ఎవరికీ రావు:
### రామ్మోహన్ నాయుడు



2లో▸

స్థానిక ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలన్నదే వైకాపా కుట్ర అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆక్షేపించారు.

## # ఎల్‌నినో అతి తీవ్రం కాబోతోందా?



- డిసెంబరులో ఎల్‌నినో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం.
- వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగవచ్చుని డబ్ల్యూఎంవో అంచనా.
- పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 3.7డిగ్రీల పెరిగే అవకాశం.
- 1950 తర్వాత అత్యంత బలమైన ఎల్‌నినోగా మారే సూచనలు.
- ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వేడి, కరవు ముప్పు.
- ఎల్‌నినో ప్రభావంతో భారత్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలు.
- పర్యావరణం, ప్రజలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం.

2లో▸

# సంపాదకీయం

## ఓపీ'ఎస్' అంటే ఆర్థిక అత్యయిక పరిస్థితే!

పెండింగ్ బకాయిలను చెల్లించాలని, వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా, తెలంగాణలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరుతున్నారు. సమాజంలో మిగిలిన శ్రామికుల్లాగే ప్రభుత్వోద్యోగులకు కూడా హక్కులున్నాయి. కాబట్టి శాంతియుతంగా, పరిపాలనకు ఆటంకం లేకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా వారు తమ డిమాండ్ల కోసం ఆందోళనలు చేపట్టవచ్చు. కానీ ప్రస్తుత నేపథ్యం అసాధారణమైనది. నేను వాస్తవాల ఆధారంగా చెబుతున్నాను. పరిష్కారాలతో వినమ్రంగా అర్థిస్తున్నాను. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు, ప్రభుత్వోద్యోగులు, ప్రజలు వీటిని నిశితంగా పరిశీలించి విజ్ఞతతో నిర్ణయాలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

పరిపాలన ఉన్నది-- ప్రభుత్వంలోని అధికారులు, ఉద్యోగులు, నేతల కోసం కాదు. పన్నులు కట్టే సామాన్య ప్రజల కోసం. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలు తినే లేదా ఉపయోగించే ప్రతి వస్తువు మీదా కట్టే పన్నులు సైతం ఖజానాకు వెళ్తున్నాయి. ఈ డబ్బుతో పాటు ఆ ప్రజల పిల్లల భవిష్యత్తును తాకట్టుపెట్టి నేటి అవసరాల కోసం ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. రేపటి రోజున వారి పిల్లలే ఈ అప్పులను పన్నుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. రెండోది-- ప్రభుత్వోద్యోగులు జీతభత్యాలు కోరటంలో తప్పులేదు. మరి అంతే గట్టిగా ప్రజలకు సేవలూ అందించాలిగా? ఈ దేశంలో ఏ రంగంలో చూసినా కొరతలే. హైదరాబాద్‌నే తీసుకుంటే... మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, వర్షం వస్తే వరదనీరు ముంచెత్తకుండా ఏర్పాట్లు, ట్రాఫిక్, చట్టబద్ధపాలన దగ్గర్నుంచి స్కూళ్లలో మన పిల్లలకు అందించే విద్య వరకు ఖర్చు కనిపిస్తోంది గానీ, ఫలితాలనివ్వటం లేదు. ఆ ఫలితాలను ఇవ్వాల్సింది ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగులే కదా!

ఇదేదో ముఖ్యమంత్రి, ఉద్యోగుల మధ్య సమస్య అనుకుంటున్నారు గానీ.. సమాజం సమస్య అని గుర్తించటం లేదు. అందుకే పాఠశాల విద్య ఇంత దిగజారినా, విద్యాప్రమాణాలు అధ్వానంగా ఉన్నా సరైన చర్చ చేయటం లేదు. సామాన్య ప్రజలు, పన్నులు కట్టే మిగిలినవారు ఏం పాపం చేశారు? వాళ్ల పిల్లలకు ఎందుకు చదువు అందటం లేదు? ప్రభుత్వంలో ఉన్నవారు, సంపన్నులు తమ పిల్లలకు ఇంట్లో ట్యూషన్లు పెట్టిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు చదువుకున్నారు కాబట్టి స్వయంగా బోధిస్తున్నారు. కానీ కొద్దిమంది తంటాలు పడితే సరిపోతుందా? సామాన్య ప్రజల పిల్లలకు విద్య అక్కర్లేదా? మరి ఆ బాధ్యతను ప్రభుత్వం ఎందుకు నెరవేర్చటం లేదు? ప్రజలు గొంతెత్తటం లేదు కాబట్టా? ఎన్నికల్లో డబ్బులిస్తేనో, తాయిలాలిస్తేనో సరిపోతుంది కాబట్టా? కులం, మతం రెచ్చగొడితే సరిపోతుంది కాబట్టా?.. ప్రజల హక్కుల్ని కాపాడే బాధ్యతను పట్టించుకోకుండా, ఉద్యోగులు తమ హక్కుల్ని మాత్రం కాపాడాలి అంటే-- ప్రజాస్వామ్యం ఎంతోకాలం నిలవదు.

జేపీకి ప్రభుత్వోద్యోగులంటే కోపం అని చాలామంది అనుకుంటారు. నేనూ ప్రభుత్వంలో పనిచేశాను. నిజాన్ని నిజాయితీగా, నిష్పాక్షికంగా చెప్పటం అంటే అది ఒకరికి వ్యతిరేకం కాదు. ఈ దేశం పట్ల ప్రేమ. రాబోయే తరం భవిష్యత్తు పట్ల బోలెడంత ఆసక్తి, ఆందోళన. రిటైరైన ప్రభుత్వోద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ వేలాది కోట్లు ప్రభుత్వం ఇవ్వలేకపోవడాన్ని ఇప్పటికే మనం చూస్తున్నాం. అలవిమాలిన కోర్కెలు మనం కోరితే ఇక పరిస్థితి ఏమిటి? రేపొద్దున ఏం జరిగినా, దేశం అల్లకల్లోలమైనా 'మా జీతభత్యాలకు, పెన్షన్లకు ఏం ఢోకా ఉండదని ప్రభుత్వోద్యోగులు అనుకుంటుండవచ్చు. అలాంటిదేమీ ఉండదు. ఇప్పటికే చెల్లించలేకపోతున్నారు. పరిస్థితి మరీ చేయి దాటిపోతే, ఆర్థిక వ్యవస్థ నడుము విరిగిపోతే, కూలబడిపోతే ఎవరికీ ఏ జీతాలూ రావు. మీకు తెలుసో లేదో రాజ్యాంగంలోనే ఆ ఏర్పాటు ఉంది. ఆర్థిక అత్యవసర పరిస్థితిని (ఫైనాన్షియల్ ఎమర్జెన్సీ) ప్రకటించేదాకా వస్తే, ఎవరూ ఏమీ చేయలేరు. ఆ పరిస్థితి తీసుకురావద్దు.

మరో అంశం-- దేశం మొత్తంలో ప్రభుత్వోద్యోగులకు అత్యధిక జీతభత్యాలున్నది తెలంగాణ రాష్ట్రంలో. మామూలుగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఎక్కువ జీతాలుంటాయి. జాతీయస్థాయిలో విధులు పరిమితం, తక్కువ సంఖ్యలో ఉద్యోగులుంటారు కాబట్టి. పనులు జరిగేది రాష్ట్రాల్లో కాబట్టి, నూటికి 90 మంది రాష్ట్ర ప్రభుత్వ కొలువుల్లో ఉంటారు. కానీ కేంద్ర ప్రభుత్వంలో కంటే తెలంగాణలో ఉద్యోగుల జీతభత్యాలు 25--30శాతం ఎక్కువ. తెలంగాణ నమూనాను అనుకరించింది కాబట్టి.. ఆ తర్వాత ఏపీలో. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు దేశంలోనే అత్యంత మిగులు ఉన్న రాష్ట్రం తెలంగాణ. ఈ విషయాన్ని పద్నాలుగవ ఆర్థిక సంఘం వివరాలతో సహా ప్రకటించింది. ఇవాళ తెలంగాణలో హైదరాబాద్‌లాంటి తరగని గని ఉన్నా కూడా, ఇంతమంది ఇంత కష్టపడుతున్నా, పన్నులు కడుతున్నా కూడా నెలనెలా ఖర్చుల కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. కాబట్టి మనం ఉద్యోగుల అవసరాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తీర్చాలి. కానీ గొంతెమ్మ కోర్కెలు కోరితే.. రేపొద్దున డబ్బులు కట్టాల్సింది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాదు, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కాదు, వారి పిల్లలు కాదు... ఈ రాష్ట్రంలోని బిడ్డలు, వచ్చేతరం యువతే.

దేశం మొత్తంలో పనిచేసే వారిలో కేవలం 3శాతం ఉన్న ప్రభుత్వోద్యోగులకు మాత్రమే వర్తించే పాత పెన్షన్ విధానం ఎంత ప్రమాదకరమో అవగాహన పెంచేందుకు గతంలోనే లోక్‌సత్తా ప్రయత్నం చేసింది. ఓపీఎస్ గురించి కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం కావాలి. ప్రపంచంలో ఎన్నదగిన అన్ని దేశాల్లో.. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ-- ఎక్కడైనా ప్రభుత్వం ఎక్కువ, ప్రైవేటు తక్కువ అనుకోవటం ఉండదు. ఉద్యోగం చేసేటప్పుడే అందరూ జీతం నుంచి కొంత డబ్బు వెనకేస్తారు. ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యం అంతే మొత్తం డబ్బు జమ చేస్తుంది. ఉదాహరణకు, అమెరికాలో ఉద్యోగి నెల జీతం నుంచి 6.2శాతం వెనకేస్తాడు. అంతే డబ్బును యాజమాన్యం లేదా ప్రభుత్వం ఆ ఖాతాలో వేస్తుంది. ప్రైవేటులో అయితే ఆ సంస్థ యజమాని తమ వాటాగా అందులో జమ చేస్తారు. ఈ డబ్బు మొత్తాన్నీ వేరే ఖాతాలో పెడతారు. ఇలా ఉద్యోగి సర్వీసులో ఉన్నంతకాలం ఏ నెలకానెల జమ చేస్తుంటారు. ఆ డబ్బు నుంచే వారికి పెన్షన్ చెల్లిస్తారు. దీనివల్ల వచ్చే తరం మీద ఒత్తిడి ఉండదు. ఏపీలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లపై

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9: (కోహెడ ప్రసాదరావు)**

బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అన్నాడి లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ నేతృత్వంలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని నియమించారు.



బీజేపీ కిసాన్ మోర్చా కోహెడ మండల కార్యవర్గం

| క్రమ సంఖ్య | బాధ్యత | పేరు | సామాజిక వర్గం | గ్రామం |
|---|---|---|---|---|
| 1 | అధ్యక్షుడు | అన్నాడి లక్ష్మారెడ్డి | - | వింజపల్లి |
| 2 | ఉపాధ్యక్షుడు | తాటిపాముల శంకర్ గౌడ్ | - | బస్వాపూర్ |
| 3 | ఉపాధ్యక్షుడు | సింగిరెడ్డి పవన్ రెడ్డి | - | కోహెడ |
| 4 | ఉపాధ్యక్షుడు | మూల లక్ష్మారెడ్డి | - | తీగలకుంటపల్లి |
| 5 | ఉపాధ్యక్షుడు | వంగర ముకుందరెడ్డి | - | సముద్రాల |
| 6 | ప్రధాన కార్యదర్శి | బీనవేని లక్ష్మణ్ యాదవ్ | - | రాంచంద్రపూర్ |
| 7 | ప్రధాన కార్యదర్శి | కొండేటి సతీష్ | మున్నూరుకాపు | కూరెళ్ల |
| 8 | కార్యదర్శి | ఎడబోయిన ప్రహ్లాదరెడ్డి | - | తంగాళ్లపల్లి |
| 9 | కార్యదర్శి | దాసరి శ్రీనివాస్ | ఎస్సీ | గుండారెడ్డిపల్లి |
| 10 | కార్యదర్శి | గాజె చిరంజీవి | మున్నూరుకాపు | శనిగరం |
| 11 | కార్యదర్శి | కొమ్ముడి సంజీవరెడ్డి | - | తీగలకుంటపల్లి |
| 12 | కోశాధికారి | శనిగరం సంతోష్ | కుమ్మరి | వరికోలు |
| 13 | సోషల్ మీడియా కన్వీనర్ | కుమ్మడబోయిన రమేష్ | ముదిరాజ్ | బస్వాపూర్ |

కేంద్రమంత్రి బండి సంజయ్ సారథ్యంలో కోహెడ మండలంలోని రైతు సమస్యలపై పోరాటం చేసేందుకు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి బిజెపి కిసాన్ మోర్చా కమిటీ నూతన కార్యవర్గం పనిచేస్తుందని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అన్నాడి లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈ నూతన కమిటీ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు

## జగన్‌కు వచ్చే క్రిమినల్ ఆలోచనలు ఎవరికీ రావు:

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం: స్థానిక ఎన్నికలు జరగకుండా అడ్డుకోవాలన్నదే వైకాపా కుట్ర అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆక్షేపించారు. 24 శాతం ఉన్న రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతూ ఇచ్చిన జీవోను హైకోర్టు కొట్టేసిన తర్వాతే.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లినట్లు చెప్పారు. బీసీలకు సామాజిక న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నదే చంద్రబాబు సంకల్పమని, దానికి జగన్ మోహన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని అన్నారు. జగన్‌కు వచ్చే క్రిమినల్ ఆలోచనలు ఎవరికీ రావని మండిపడ్డారు. బీసీలను సొంత బిడ్డల్లా చూసుకునే పార్టీ తెదేపా అని తెలిపారు.

### బలహీనవర్గాలపై వైకాపా కక్ష: అచ్చెన్నాయుడు

బలహీనవర్గాలపై వైకాపా కక్ష కట్టిందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. 1985లో ఎన్టీఆర్ తొలిసారి బీసీలకు 20శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ తర్వాత ఆ రిజర్వేషన్లను 34శాతానికి పెంచిన ఘనత చంద్రబాబుదేనని చెప్పారు. గతంలో వైఎస్ఆర్, కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు జరిపారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాకే 24శాతంతో స్థానిక ఎన్నికలకు వెళ్లారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను ఎందుకు తగ్గించారో వైకాపా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "పాత చట్టాన్ని రద్దు చేయకుండానే మీరు రిజర్వేషన్లు ఎందుకు తగ్గించారు. సుప్రీం కోర్టు కొట్టేస్తుందని తెలిసే రిజర్వేషన్లు పెంచామని దుష్ప్రచారం చేస్తున్నారు. హైకోర్టు తీర్పుపై మీరు సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదు?" అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

## క్షణికానందం కోసం అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవద్దు

మొదటిపేజీ తరువాయి

ఇటీవల అర్ధరాత్రి సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఆయన గుర్తుచేశారు. ఆరేళ్ల చిన్నారి పుట్టినరోజు వేడుకకు కుటుంబసభ్యులంతా కలిసి ట్యాంక్‌బండ్‌కు వెళ్లారని.. అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారితో పాటు మరో వ్యక్తి మృతి చెందారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ఠ ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. "పుట్టినరోజు కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక. దానిని ఇళ్ల వద్ద, ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలి. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం తక్కువగా ఉండటంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయి. అలాంటి సమయంలో చిన్నపిల్లలను తీసుకుని నడిరోడ్డు పైకి రావడం ఏమాత్రం సరికాదు. ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధం. గతంలోనే దీనిపై జీహెచ్‌ఎంసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అక్కడికి వచ్చేవారిని పోలీసులు వెనక్కి పంపిస్తున్నప్పటికీ.. అర్ధరాత్రి మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. క్షణికానందం కోసం చేసే పొరపాట్లతో అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దు. ఇకపై ఎవరూ అర్ధరాత్రి ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోద్దు. నగర పోలీసులకు సహకరిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలి" అని సజ్జనర్ కోరారు.

## తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ఫైర్ ఎన్‌వోసీ నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నివాస అపార్ట్‌మెంట్ల ఎత్తు పరిమితిని 18 నుంచి 24 మీటర్లకు పెంచింది. 24 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాలకు ఫైర్ టవర్ తప్పనిసరి చేసింది. బేస్‌మెంట్‌లో డీజీ రూముల వెంటిలేషన్‌కు కొత్త వెసులుబాటు కల్పించింది. క్రెడాయ్, నరెడ్కో, బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 అక్టోబర్ 7 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఫైర్ ఎన్‌వోసీ సరళీకరణ, భవనాల్లో అగ్ని భద్రతా చర్యల అమలే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## ముగిసిన తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్




హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 97శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 115 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 34,889 ఓట్లలో 33,973 ఓట్లు పోలయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో 98శాతం, కరీంనగర్‌లో 97శాతం పోలింగ్ నమోదైంది. ఏ యూనియన్ విజయం సాధిస్తుందో అర్ధరాత్రికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో గెలుపుపై ఈ నెల 17న అధికారిక ప్రకటన వెలువడనుంది.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం.. నీటికుంటలో పడి ముగ్గురి మృతి

మనూరు: సంగారెడ్డి జిల్లా మనూరులో విషాదం చోటుచేసుకుంది. బట్టలు ఉతకడానికి వెళ్లి, నీటికుంటలో పడి ముగ్గురు మృతి చెందారు. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అన్నదమ్ములు నర్సింహారెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి మృతదేహాలను స్థానికుల సాయంతో పోలీసులు బయటకు తీశారు. నర్సింహారెడ్డి భార్య కృష్ణవేణి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## నిఘా నీడలో దిల్లీ.. అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్ని అపాయింట్‌మెంట్లు, అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. దిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లోని పరిస్థితులపై రెండ్రోజులుగా ఆయన అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

పెద్ద ఎత్తున ఆందోళనకారులు జంతర్‌మంతర్ వద్దకు చేరుకునే అవకాశం ఉండడంతో దిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలను పెంచారు. జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. నిరసనకారులను నిరంతరం పర్యవేక్షించడానికి సీసీటీవీ నిఘా , ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. రైల్వే, బస్ స్టేషన్ల వద్ద భద్రత పెంచారు. నిరసనకారులుగా నటిస్తూ.. నేరస్థులు ఆందోళనల్లో పాల్గొనకుండా అడ్డుకునేందుకు భద్రతా సంస్థలు చర్యలు చేపట్టాయి. సోషల్ మీడియా పోస్టులపైనా ప్రత్యేక నిఘా పెట్టాయి.

### అక్రమాలను అడ్డుకోవడం నా తప్పా?

నేటి నుంచి మూడు రోజుల పాటు భారీ నిరసనలు చోటుచేసుకునే అవకాశం ఉండడంతో.. దిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని మెట్రో రైల్ కార్పొరేషన్‌ను పోలీసులు కోరారు. శనివారం న్యూదిల్లీ- హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ల మధ్య కొన్ని గంటల పాటు రైలు సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ (+ఖుఅవంష్ర ఖబఖుతీ) నివాసం, ఈసీ కార్యాలయం వద్ద జడ్‌ం భద్రతతో పాటు అదనపు సిబ్బందిని మోహరించారు. మరోవైపు దిల్లీకి వస్తోన్న తమ కార్యకర్తలను పోలీసులు నాగ్‌పుర్, భోపాల్ రైల్వే స్టేషన్‌లలో అడ్డుకుంటున్నారని సీజేపీ ఆరోపించింది.

## ఎల్‌నినో అతి తీవ్రం కాబోతోందా?

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న ఎల్‌నినో వేగంగా బలపడుతోంది. దీనివల్ల చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయి. ఈ మేరకు ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) గురువారం తెలిపింది. డిసెంబరులో ఎల్‌నినో గరిష్ఠ స్థాయికి చేరుకోనుందని తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఈ వాతావరణ పోకడ కొనసాగడానికి 100 శాతం అవకాశాలు ఉన్నాయని వివరించింది. దీంతో 1950 తర్వాత అత్యంత బలమైన ఎల్‌నినోగా ఇది నిలిచిపోయే అవకాశం ఉందని వివరించింది. మానవ చర్యలతో కలుగుతున్న వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఇది తీవ్రం చేస్తుందని తెలిపింది. అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య కాలంలో.. ఎల్‌నినోకు కేంద్ర బిందువుగా ఉన్న మధ్య, తూర్పు ఉష్ణమండల పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో.. సాధారణం కన్నా 3.7 డిగ్రీల సెల్సియస్ మేర పెరగొచ్చని పేర్కొంది. తాజా పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు కూడా ఆందోళన వ్యక్తంచేశారు. నానాటికీ తీవ్రమవుతున్న ఎల్‌నినో వల్ల పసిఫిక్ మహా సముద్రంలో నిక్షిప్తమైన ఉష్ణం బయటకు విడుదలవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పుడమిలో చాలా భాగం తీవ్ర ఉష్ణోగ్రతలతో అల్లాడుతుందని పేర్కొన్నారు. "భూమి దాదాపు 'ఎర్రగా' మారింది. శీతాకాలంలో గరిష్ఠ శక్తిని సంతరించుకునే దిశగా ఎల్‌నినో సాగుతోంది" అని వాతావరణ శాస్త్రవేత్త ర్యాన్ మవీ పేర్కొన్నారు. ఈ వాతావరణ పోకడ కొత్త ప్రాంతాలకూ విస్తరిస్తోందని జెకీ హాస్‌ఫాదర్ అనే శాస్త్రవేత్త వివరించారు. పసిఫిక్‌లోని నినో 3.4 అనే ప్రాంతంలో ఉష్ణోగ్రతల్లో వైరుధ్యాలు సాధారణం కన్నా 3.4 డిగ్రీల సెల్సియస్ మేర ఉన్నాయని వివరించారు. గతంలో నమోదైన ఏ ఎల్‌నినోలోనూ ఇలాంటి పరిస్థితి లేదని చెప్పారు. మరోవైపు ఇది 'సూపర్ డూపర్ ఎల్‌నినో'గా మారనుందని వాతావరణ నిపుణుడు లియోన్ సైమన్స్ పేర్కొన్నారు. ఎల్‌నినో వల్ల జూన్-సెప్టెంబరు మధ్య భారత్‌లో దీర్ఘకాల సరాసరి వర్షపాతంతో పోలిస్తే 87.4 శాతం మేర మాత్రమే వానలు పడ్డాయి. ఈ వాతావరణ పోకడ బలపడుతున్న నేపథ్యంలో దేశ ప్రజలు, పర్యావరణంపై ప్రభావం పడుతుంది. కరవు, అసాధారణ వేడి పరిస్థితులకు ఆస్కారం పెరుగుతుంది.

## 'జీవో 59' దరఖాస్తుదారులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

అక్కడ అసైన్డ్ ల్యాండ్ ఉంటే పేదలకు పంచుతామన్నారు. భూసర్వే పురోగతిపై సచివాలయంలో అధికారులతో పొంగులేటి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఎన్నికల్లో హామీ మేరకు అమరవీరులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు. రీసర్వే పేరుతో ప్రజల నుంచి వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏడాదిన్నరలో సమగ్ర భూ సర్వే పూర్తి చేస్తామన్నారు. 7 జోన్లలో సర్వే పర్యవేక్షణకు 14 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. భూ వివాదాలు లేని తెలంగాణను నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

## రిజర్వేషన్ల అంశం.. రేపు క్యాబినెట్ కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టుకు తీర్పునకు అనుగుణంగా.. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకుండా అన్ని వర్గాల వారికి ఎలా న్యాయం చేయాలనే అంశాలపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

## దసరా సెలవులు.. బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ



హైదరాబాద్: తెలంగాణలో పాఠశాలలకు రేపటి నుంచి (శనివారం) దసరా సెలవులు కావడంతో హైదరాబాద్‌లోని వివిధ బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. సొంతూళ్లకు భారీగా తరలివెళ్తున్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఇవాళ్టి నుంచి ఈ నెల 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ 7000 ప్రత్యేక బస్సులను నడిపేందుకు సిద్ధమైంది. ఎప్పటిలాగే మహాలక్ష్మి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు. మరోవైపు ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ప్రయాణికుల తిరుగు ప్రయాణానికి ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా అవసరమైన బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది.

# ఎవరు దొంగిలించలేని సంపద "విద్య" మాత్రమే.

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య,**





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9, 2026:** ఎవరు దొంగిలించలేని సంపద "విద్య" మాత్రమేనని, విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకలితో ఉంటే ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై ఏకాగ్రత తగ్గుతుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించేందుకు ఆకలి సమస్య లేకుండా రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యతో ఏదైనా సాధించవచ్చు అని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ఎవరు దొంగిలించలేని సంపద విద్య మాత్రమేనని, విద్య పంచేకొద్దీ పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అల్పాహార పథకాన్ని చేపట్టిందని, బాలికలు రక్తహీనత సమస్యతో బాధపడకుండా అల్పాహారం, మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణను అందిస్తున్నామని, ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించి మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ విద్య సంస్థలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సబ్జెక్టు లపై అవగాహన కలిగి ఉండాలని, ఇంగ్లీషు భాష పై పట్టు సాధించాలని, చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగం, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.

**ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.**

లి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో హియరింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించి పరిశీలించాలని, హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో ఉండకూడదని తెలిపారు.

## పూలను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకం

**●బతుకమ్మ వేడుకలతో భావితరాలకు తెలంగాణ సంప్రదాయాల పరిచయం**

**●చౌటుప్పల్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మి**





**జన సముద్రం న్యూస్ । చౌటుప్పల్ । అక్టోబర్ 9**

పూలను దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకు ప్రత్యేకమని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు.మన పూర్వీకులు అందించిన సంస్కృతి సంప్రదాయాలు పండుగల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 30 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందన్నారు. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పూజించడం మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా చిన్నారులకు మన పండుగల విశిష్టత ఆచార వ్యవహారాలు సంస్కృతీ సంప్రదాయాల గురించి తెలియజేయడం సంతోషకరమైన విషయమన్నారు.దసరా సెలవుల్లో విద్యార్థినులు తమ స్వగ్రామాలకు వెళ్లి నానమ్మలు అమ్మమ్మలు చెప్పే పాతకాలపు కథలు ఆచారాలు సంప్రదాయాల గురించి తెలుసుకోవాలని సూచించారు.మన మూలాలను తెలుసుకోవడంతో పాటు వాటిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

దేవుడిచ్చిన శక్తి ఉన్నంతవరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజానికి పేద ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటామని కోమటిరెడ్డి లక్ష్మి పునరుద్ఘాటించారు. ప్రజలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ బతుకమ్మ వేడుకల్లో కోమటిరెడ్డి లక్ష్మితో పాటు చౌటుప్పల్ మున్సిపల్ మహిళా ప్రజాప్రతినిధులు మహిళలు పలువురు ముఖ్య నాయకులు విద్యార్థినులు పాల్గొన్నారు

## ఓటు హక్కుల కోసం కాంగ్రెస్ సమరశంఖం

**●ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: బోమనపల్లి అశోక్ రెడ్డి**



**ఎల్కతుర్తి, అక్టోబర్ 9 (జనసముద్రం)**

ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని టీపీసీసీ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బోమనపల్లి అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ఈ ప్రక్రియ పేరుతో ఓటరు జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చి, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరు

**●మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఇద్దరు మహిళలకు లబ్ధి**



**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్, అక్టోబరు 9:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద మల్కాజిగిరికి చెందిన ఇద్దరు మహిళలకు ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఫాతిమా, ఇక్రమునిస బేగంలకు రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష మంజూరైంది. కుట్టుపని, బోటిక్ వ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం 100 శాతం రాయితీపై ఈ సహాయాన్ని అందించింది.

మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో 183వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అర్హులైన మహిళలను గుర్తించి, ప్రభుత్వ పథకాల ద్వారా వారికి ప్రయోజనం చేకూరేలా కృషి చేసినట్లు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగి, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని నిర్దేశించిన స్వయం ఉపాధి కార్యకలాపాలకే వినియోగించాలని, వ్యాపారం ప్రారంభించిన అనంతరం వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ ఈ నెల 8న ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో గౌస్, ఆసిఫ్, కొండగౌడ్, సుధాకర్, మహేందర్ గౌడ్, గణేష్, నగేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్‌జిత్ గౌడ్, సంజయ్, పార్థసారధి, నరేష్ సచారి, రాజు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవత్ పల్లిలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు

**●చిన్నారులతో కలిసి బతుకమ్మను పూజించిన మహిళలు**



**జన సముద్రం న్యూస్ । నల్లగొండ జిల్లా । నాంపల్లి మండలం । అక్టోబర్ 9**

నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చిన్నారులను కూర్చోబెట్టి పండుగ విశిష్టతను తెలియజేస్తూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ రెడ్డి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లలిత పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి కరుణ ఝాన్సీ భాగ్యమ్మ, ఆయమ్మ స్వాతి పాఠశాల విద్యార్థులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.వివిధ రకాల పూలతో ఆకర్షణీయంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు పాల్గొనడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

ఈ సందర్భంగా మహిళలు ఉపాధ్యాయులు చిన్నారులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకతని తెలంగాణ సంస్కృతిలో ఈ పండుగకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. మన పూర్వీకులు అందించిన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.చిన్నతనం నుంచే పిల్లలకు మన పండుగల గొప్పతనాన్ని పరిచయం చేయడం ద్వారా సంప్రదాయాలపై గౌరవం పెరుగుతుందని అన్నారు.

పాఠశాల అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్థులు కలిసి ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ద్వారా పిల్లల్లో ఐక్యత సామాజిక స్పృహ పెంపొందుతాయని పేర్కొన్నారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేవత్ పల్లిలో మహిళలు చిన్నారులు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థుల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు ఆహ్లాదకరంగా సాగాయి. పూల బతుకమ్మల మధ్య పాటలు పూజలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

## నాంపల్లి కేజీబీవీ పాఠశాలను సందర్శించి స్టోర్ రూమ్ తనిఖీ చేసిన తహసీల్దార్

**●తొమ్మిదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి విద్యాభ్యాసంపై ఆరా**



**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 9:**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ) పాఠశాలను నాంపల్లి తహసీల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉంచిన వస్తువులు వాటి నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. వస్తువులను క్రమపద్ధతిలో భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించి స్టోర్ రూమ్ నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో తహసీల్దార్ ముఖాముఖిగా మాట్లాడారు.వారి విద్యాభ్యాసం చదువులో ఎదురవుతున్న ఇబ్బందులు పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారి విద్యా ప్రగతికి సంబంధించిన విషయాలపై చర్చించారు.పాఠశాల నిర్వహణ విద్యార్థినులకు అందుతున్న సదుపాయాలు విద్యా వాతావరణం వంటి అంశాలను పరిశీలించడంలో భాగంగా ఈ సందర్శన చేపట్టారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలోని సౌకర్యాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని ఈ పర్యటన ప్రాధాన్యంగా నిలిపింది.

ఈ సందర్భంగా పాఠశాల స్టోర్ రూమ్‌ను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా పాఠశాల పరిస్థితులను తహసీల్దార్ పరిశీలించారు

## తిరుమలగిరి గ్రామంలో రీ-సర్వే పనులను పరిశీలించిన తహసీల్దార్ సర్వేయర్

**●సర్వే నంబర్ 12 వద్ద క్షేత్రస్థాయిలో తనిఖీ**



**జన సముద్రం న్యూస్ ।నల్లగొండ। నాంపల్లి । అక్టోబర్ 9:**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో కొనసాగుతున్న భూ పునఃసర్వే (రీ-సర్వే) పనులను తహసీల్దార్ సర్వేయర్‌తో పాటు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని సర్వే నంబర్ 12 వద్దకు వెళ్లి రీ-సర్వే పనుల పురోగతిని తనిఖీ చేశారు.ఈ పర్యటనలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న స్థలాన్ని పరిశీలించి భూములకు సంబంధించిన సర్వే వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.భూముల సరిహద్దులను గుర్తించడం సర్వే వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడం వంటి అంశాలు రీ-సర్వే ప్రక్రియలో కీలకమైనవి.ఈ నేపథ్యంలో అధికారులు నేరుగా సర్వే స్థలాన్ని సందర్శించి పనుల వివరాలను పరిశీలించారు. భూ పునఃసర్వే ద్వారా భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయడం భూ సరిహద్దుల విషయంలో స్పష్టత తీసుకురావడం భవిష్యత్తులో తలెత్తే భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం లక్ష్యంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

తిరుమలగిరి గ్రామంలోని సర్వే నంబర్ 12 వద్ద తహసీల్దార్ సర్వేయర్ ఇతర సంబంధిత అధికారులు చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో రీ-సర్వే పనుల వివరాలను తనిఖీ చేశారు

## అనారోగ్యంతో డిగ్రీ విద్యార్థిని మృతి.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9.**



పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యంతో డిగ్రీ విద్యార్థిని దగ్గుపాటి కావ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా కావ్య మృతి చెందినట్లు బంధువులు తెలిపినట్లు సమాచారం.కావ్య వరంగల్‌లోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుకుంటోంది. ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాల్సిన వయసులోనే ఆమె మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది. ఆమె మృతితో బంధువులు, పరిచయస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.ఏడుళ్ల బయ్యారం, స్టేట్ బ్యాంక్ ఎదురుగా నివసించే దగ్గుబాటి తిరంగులయ్యకు కావ్య మనవరాలు. గ్రామంలో పరిచయమున్న కుటుంబం కావడంతో ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. చదువుకుంటూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న విద్యార్థిని అకాల మరణం గ్రామస్థులను కలచివేసింది.కావ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగా, బంధువులు వారి కుటుంబాన్ని ఓదార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. చిన్న వయసులోనే విద్యార్థిని మృతి చెందడం అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

# సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ స్కూల్ లో రంగురంగుల పూలతో బతుకమ్మ వేడుకలు

**•తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో విద్యార్థినులు**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 9 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ




సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి పండుగల నిర్వహణతో చిన్నారుల్లో ఐకమత్యం, సృజనాత్మకత, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని తెలిపారు. మన పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపాయని, సంప్రదాయ పండుగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్ వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయినులు సరిత, లావణ్య, ఆశా బేగం, మమత, కవిత, కావ్య, స్వప్న, రమ్య, లలిత, సుమలత, గీత, కళ్యాణి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పారు.

# ఘనంగా బడి బతుకమ్మ వేడుకలు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడూళ్ళ బయ్యారంలో బడి బతుకమ్మ పండుగను విద్యార్థినులు, ఉపాధ్యాయుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో అం దంగా బతుకమ్మలను పేర్చి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటిచెప్పారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పాటలతో, విద్యార్థినుల సందడితో పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పూల పండుగ బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ, మన సంస్కృతిని భావితరాలకు



అందించాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో బడి బతుకమ్మ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బడి బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

# ఇందిరమ్మ ఇళ్లను తమకు కేటాయించాలి : దుగ్గినేపల్లి గ్రామస్తులు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9.**

-ఎంపీడీవో సంకీర్త్, తహసీల్దార్ రమేష్‌కు బాధితుల వినతి.

పినపాక మండలం ,దుగునేపల్లిలోని ఇందిరమ్మ గృహాల్లో గత ఐదేళ్లుగా నివాసం ఉంటున్న తమకు ఆ ఇళ్లను కేటాయించాలని కోరుతూ పలువురు పినపాక ఎంపీడీవో సంకీర్త్, తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రాలు అందజేశారు.

గత ఐదేళ్లుగా తాము ఇందిరమ్మ గృహాల్లో నివసిస్తున్నప్పటికీ, ఆ ఇళ్లలో ఉండేందుకు తమ వద్ద సరైన ఆధారాలు లేవని వినతిపత్రంలో తెలిపారు .ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది తమను బెదిరిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



ఎన్నో ఏళ్లుగా ఆ ఇళ్లలో నివాసం ఉంటున్న తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. తాము నివాసం ఉంటున్న విషయం తెలిసినప్పటికీ కొంతమంది విద్యుత్ కనెక్షన్‌ను సైతం తొలగించారని వారు లేఖలో వివరించారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నిబంధనల ప్రకారం తమకు ఆ గృహాలను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లుగా ఇళ్లలో నివసిస్తున్న తమకు న్యాయం జరిగేలా అధికారులు స్పందించాలని, బెదిరింపులు, విద్యుత్ కనెక్షన్ తొలగింపు వంటి సమస్యలపై విచారణ జరిపించాలని కోరారు. తమ నివాస పరిస్థితులను పరిశీలించి, అర్హతలను నిర్ధారించి ఇందిరమ్మ గృహాల కేటాయింపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీడీవో, తహసీల్దార్‌ను అభ్యర్థించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అధికారులు వారికి తెలియజేశారు.

# మండల ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**పినపాక.**

పినపాక మండల ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రకృతిని పూజిస్తూ, పూలను అందంగా పేర్చి బతుకమ్మను కొలిచే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. అదేవిధంగా, దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,



సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పినపాక మండల ప్రజలందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకుంటూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా, జవాబుదారితనంతో అమలు చేయాలి,

**•రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9, 2026:**

ప్రజలకు, ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడంతో పాటు, ప్రభుత్వ శాఖలలో జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డి.జి.పి. సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. వినయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బెనహర్ మహేష్ దత్, రాష్ట్ర సమాచార కమిషన్ ముఖ్య కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అన్ని జిల్లాల సమీకృత కలెక్టరేట్‌లలోని సమావేశ మందిరాల నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత,




అధికారుల పనితీరులో జవాబుదారితనం పెరుగుతాయని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందని తెలిపారు. చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ, నిర్ణీత గడువులోగా దరఖాస్తులకు సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై అవగాహనను పెంపొందిస్తూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజలకు చట్టబద్ధంగా అందించవలసిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలలో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టం పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషన్ అందిస్తున్న సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే 'సమాచార దర్పణం' బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ఎక్సలెంట్ భాషా హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం ,బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హైస్కూల్ నందు శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. రకరకాల పూలను కోసి తెచ్చి దైవంగా పూజించడమే బతుకమ్మ పండుగ అని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తీసుకొచ్చిన తంగేడు, తామర, బంతి మొదలగు పూలను ఒకచోట చేర్చి ఉపాధ్యాయినులు బంగారు బతుకమ్మను అందంగా



పేర్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. డీజే పాటలతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామీణుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం : వైద్యులు అనిల్ కుమార్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9.**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అనారోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించాలనే లక్ష్యంతో తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు.

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు లేకుండా, స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఇటువంటి శిబిరాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.



ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు హెల్త్ క్యాంప్‌ను పరిశీలించి, వైద్య సేవల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. గ్రామస్థులు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలంటే వైద్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సమన్వయంతో పనిచేయడం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ అవసరమైన ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# బయోమెట్రిక్ అప్‌డేట్‌కు అక్టోబర్ 12 డెడ్ లైన్

**-ఎంపీడీఓ సంకీర్త్.**

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 9.**

పెన్షనర్లకు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేందుకు చివరి అవకాశం కల్పించినట్లు పినపాక ఎంపీడీఓ సంకీర్త్ తెలిపారు. శుక్రవారం పినపాక ఎంపీడీఓ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తికాక జూన్, జూలై నెలల నుంచి పెన్షన్ నిలిచిపోయిన వారు, జీవించి ఉన్నట్లయితే సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో పాటు, వైకల్యం ఉన్నవారు సదరం సర్టిఫికెట్‌ను జతచేసి ఎంపీడీవో కార్యాలయంలో లేఖ సమర్పించాలన్నారు .ఈ



ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు 12-10-2026 వరకు మాత్రమే గడువు ఉన్నట్లు ఇకపై గడువు పొడిగింపు ఉండదన్నారు పెన్షన్ నిలిచిపోయిన అర్హులైన వారు గడువులోగా సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించి, అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.

# రీ-సర్వే గ్రామాలలో తదుపరి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి,



**• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9, 2026:**

రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి చర్యలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి., డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తాండూర్, నెన్నెల, భీమిని, వేమనపల్లి మండలాల తహసిల్దార్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ అనంతరం తదుపరి చర్యల కార్యాచరణ వేగవంతం చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో మిగిలి ఉన్న పనులను గుర్తించి, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ తదుపరి సర్వే కార్యకలాపాలను వేగవంతం చేయాలని, ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ టెక్నో స్కూల్‌లో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**

కల్వకుర్తి మండల కేంద్రంలోని వికాస్ టెక్నో స్కూల్‌లో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బతుకమ్మ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నారోజు రాఘవాచారి పాల్గొని,బతుకమ్మ పండుగ ఆధ్యాత్మిక విశిష్టతను,ప్రకృతి ఆరాధనలోని అంతరార్థాన్ని,పూలు,మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని,ప్రకృతిని దైవస్వరూపంగా భావించి పూజించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి,బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన మహమది,భవానీ,నిహారిక,శ్రీనివాసులు,అపర్ణ,శ్రావణి,రామలక్ష్మి,రాజేశ్వరి,సనా,షబానా,పద్మ, మమత,కృష్ణ,షఫీ,వర్షిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# బండి సంజయ్ భవానీ దీక్ష షురూ...

- మహాశక్తి ఆలయంలో 11 రోజుల దీక్ష మాలాధారణ
- దసరా వరకు ఆలయంలో బస..
- స్వయంగా ఉత్సవాల పర్యవేక్షణ

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 9 : (కోహెడ ప్రసాదరావు)**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించారు. ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటినుండి నుండి 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు.

మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే పడుతున్నాయి. ఈరోజు శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది.

దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. 16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాటు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష... మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... "అమ్మవారి ఆశీస్సులు పొందాలి... అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి , అక్టోబర్ 09;**



మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని పోలేపల్లి రమణ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 10000 రూపాయలు టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల చిన్నరత్తయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నివాసంలో లోకేష్‌తో కొవ్వలి రామ్మోహన్ నాయుడు భేటీ

**అక్టోబర్ 9 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో రాష్ట్ర విద్యా, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, వ్యూహాలు మరియు నరసాపురం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా సమాలోచనలు జరిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ఎన్నికల్లో పార్టీ కేడర్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని చర్చించారు. నరసాపురం అభివృద్ధి పనులకు, స్థానిక సమస్యల పరిష్కారానికి అధిష్టానం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# సిద్ధిపేట జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు

- పండుగ వేడుకలకు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ పిలుపు

**జనసముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 9: ( కోహెడ ప్రసాదరావు)**





సిద్దిపేట జిల్లా ఆవిర్భవించే పదేండ్లు అవుతున్న సందర్భంగా ఘనంగా పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడిదల సతీష్ కుమార్ అన్నారు.

సిద్దిపేట జిల్లాహుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, రాబోయే పార్టీ కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ, సిద్ధిపేట జిల్లా ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించే "పదేండ్ల పండుగ" కార్యక్రమానికి ఈ నెల 11వ తేదీన హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట హుస్నాబాద్ పట్టణం లోని , నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తానని తెలిపారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రతి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించడంతో పాటు, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలోనే గ్రామ శాఖల కమిటీల ఏర్పాటు ప్రక్రియను చేపడతానని తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా కొనసాగించాలని సూచించారు.

ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం బీసీల పార్టీ

**సుప్రీం కోర్టు తిరస్కరించినా బీసీలకు 34 శాతం సీట్లు**
**బీసీలకు అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి, యువనేత నారా లోకేష్ బాబుకు ధన్యవాదములు**
**బీద రవిచంద్ర**
**తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు**
**శాసనమండలి సభ్యులు**




**నెల్లూరు, అక్టోబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బీసీలకు మంచి జరుగుతుందంటే వైసీపీకి ఇష్టం ఉండదు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వైసీపీ అడుగడుగునా అడ్డు తగిలిందిబీసీలకు రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియనే అడ్డుకునేందుకు సర్వశక్తులొడ్డింది మా నాయకులు కోర్టు తీర్పులను గౌరవిస్తునే బీసీలకు అండగా నిలవాలని నిర్ణయించడం శుభపరిణామం

# ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి న్యూ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**ఎల్కతుర్తి, అక్టోబర్ 9 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల ప్రజలకు ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మండల ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి పూజించే ఈ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతను, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతుందని అన్నారు. ప్రజలందరూ బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని నింపాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం మరింత పెంపొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, శ్రీరామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, కార్యదర్శులు కొలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, నల్లా రాజారెడ్డి, ప్రచార కార్యదర్శి బొంకూరి వంశీ, కార్యవర్గ సభ్యులు కర్రి తిరుపతి, బెజ్జంకి నరేష్, ఎర్రోళ్ల రాజబాబు, అడ్డూరి అనిల్, అంబాల ప్రవీణ్, సభ్యులు ఎర్రోళ్ల సతీష్, చిలుముల ప్రమోద్, కంచెర్ల సదానందం, అడ్డూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె నాగమల్లయ్య నాయుడు ని పరామర్శించిన యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**



మోకాలికి గాయం అయ్యి కడప ప్రైమ్ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స అనంతరం బెడ్ రెస్ట్ తీసుకుంటున్న పాలెం గొల్లపల్లి గ్రామం చిన్నపోతులవాండ్లపలికి చెందిన గుండె నాగ మల్లయ్య నాయుడు ని పరామర్శించిన లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని,ధైర్యం చప్పి తొందరగా కోలుకోవాలని చూచించాడు

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ-

**--హోరెత్తిన ముందస్తు బతుకమ్మ వేడుకలు**
**--ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి**

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 10: ( కోహెడ ప్రసాదరావు)**




తెలంగాణ సంస్కృతికి బతకమ్మ పండుగ ప్రతీక అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి అన్నారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం విద్యార్థులు ఘనంగాను సంతోషంగాను జరప కున్నారు.

దసరా సెలవుల పురస్కరించుకొని శుక్రవారం చివరి పనివేళ కావడంతో విద్యార్థులు ఉపాధ్యాయుడు ముందస్తు బతకమ్మ వేడుకలను ఘనంగా తమ పాఠశాల ఆభరణలో నిర్వహించారు. మండలంలోని తీగలకుంటపల్లి కోహెడ శ్రీరాములపల్లి బస్వాపూర్ శనిగరం గుండారెడ్డిపల్లి వరికోల్ తదితర పాఠశాలలో ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడ లో ముందస్తు బతుకమ్మ వేడుకలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రకృతిని పూజించే ఒక గొప్ప సాంప్రదాయం మన బతుకమ్మ అని వర్ష రుతువు ముగిసి, శరదృతువు ఆరంభమయ్యే ఈ కాలంలో చెరువులన్నీ జలకళను సంతరించుకుంటాయని, గునుగు, తంగేడు, బంతి, చామంతి లాంటి అడవి పూలన్నీ ప్రకృతి మాత ఒడిలో నవ్వుతూ విరబూస్తాయిని అన్నారు. ఆ పూలన్నింటినీ తెచ్చి, ఎంతో కళాత్మకంగా, గోపురం ఆకారంలో పేర్చి, బతుకమ్మను తయారుచేయడం , ఆడబిడ్డలంతా ఒక దగ్గర చేరి లయబద్ధంగా పాటలు పాడటం మన సంస్కృతి నిదర్శనం అని అన్నారు. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం ఎల్ ని నో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితుల మూలంగా బతకమ్మ పేర్చడానికి పువ్వుల కొరత ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల బతుకమ్మ ఆట, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్లు వార్డు సభ్యులు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు,అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలు టీడీపీ కి వెన్నుముక: మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్కయ్య బుట్టి అక్టోబర్ 09**



బీసీలు టీడీపీ కి వెన్నుముక గా నిలిచారని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా ఎదగకూడదనే అక్కసుతో బీసీల రిజర్వేషన్లను వైసిపి కోర్టుల ద్వారా అడ్డుకుంటుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా 34 శాతానికి తగ్గకుండా బీసీ వర్గాలకు సీట్లు కేటాయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడం హర్షణీయం అన్నారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. టీడీపీ స్థాపించినప్పటి నుంచీ ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్.. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారుఎన్నికలు జరగకూడదని, ఆర్థిక సంఘం నిధులు రాకూడదని, రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని, బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే విధానంతో జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయ పరికరాలు

**●అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం**

**జనసముద్రం న్యూస్ కోహెడ, అక్టోబర్ 9: (కోహెడ ప్రసాదరావు)**

హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( ఏ ఎల్ ఐ ఎం సి ఓ) సహకారంతో ఏ డి ఐ పి పథకం కింద ఉచితంగా సహాయ పరికరాలు అందించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ డా,, బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో సహాయ పరికరాలు అవసరమైన దివ్యాంగులు, వృద్ధులు ఒక్కరు కూడా మిగిలిపోకూడదని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, ట్రైసైకిళ్లు, వాకింగ్ స్టిక్స్, కళ్లద్దాలు, కృత్రిమ అవయవాలు తదితర సహాయ పరికరాలను ఉచితంగా అందించనున్నారు. 80 శాతానికి పైగా వైకల్యం ఉన్న అర్హులకు ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లు అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ప్రతి గ్రామంలో అర్హులను గుర్తించాలిఅర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని మూడు జిల్లాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారులను ( డి డబ్ల్యు ఓ) మంత్రి ఆదేశించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ



కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో సహాయ పరికరాలు అవసరమైన వారిని గుర్తించి, ఎవరూ మిస్ కాకుండా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా కూడా విస్తృత ప్రచారం కల్పించి, అర్హులందరికీ ఈ పథకంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తుకు అవసరమైన పత్రాలుఅర్హత కలిగిన వారు యు డి ఐ డి కార్డు లేదా సదరం కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, దివ్యాంగుల పెన్షన్ కార్డు వంటి పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 15వ తేదీలోపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎంపికైన లబ్ధిదారులకు ఈ నెల 27, 28, 29 తేదీల్లో సహాయ పరికరాలను పంపిణీ చేయనున్నారు. మూడు జిల్లాల పరిధిలో ప్రత్యేక పంపిణీ కేంద్రాలుహుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు మూడు జిల్లాల పరిధిలో ఉన్నందున, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా వేర్వేరు ప్రాంతాల్లో పంపిణీ కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి సూచించారు. సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల లబ్ధిదారులకు హుస్నాబాద్ పట్టణంలో. హనుమకొండ జిల్లా: భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల లబ్ధిదారులకు ముల్కనూరులో. కరీంనగర్ జిల్లా: చిగురుమామిడి, సైదాపూర్ మండలాల లబ్ధిదారులకు అందుబాటులో ఉండే ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరికరాలు పంపిణీ చేయనున్నారు. సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామం నుంచి దివ్యాంగులు, వృద్ధులను ప్రత్యేక బస్సుల ద్వారా పంపిణీ కేంద్రాలకు తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే వారికి భోజన సదుపాయాలతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారికి అవసరమైన సహాయ పరికరాలను అందించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, మూడు జిల్లాల డీడబ్ల్యూఓలు, రాంగోపాల్ రెడ్డి (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డిజేబిలిటీ), రవిశంకర్ (జాయింట్ మేనేజర్, ఈడీపీ), రవికృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కారంపూడి ఉర్దూ ఉన్నత పాఠశాలకు 100 ప్లేట్లు, 100 గ్లాసుల వితరణ

**●విద్యార్థుల సౌకర్యార్థం దాత బి. శ్రీనివాసరావు సేవాభావం -- మంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రం**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, అక్టోబర్ 09:**

కారంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) విద్యార్థుల భోజన సౌకర్యార్థం కర్నూలు జిల్లాకు చెందిన బి.శ్రీనివాసరావు 100 భోజన ప్లేట్లు, 100 గ్లాసులను పాఠశాలకు వితరణ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సహాయం అందించిన శ్రీనివాసరావు సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. శ్రీనివాసరావు చేసిన సేవకు గౌరవ విద్యాశాఖ మంత్రి నారా



లోకేష్ ఆన్‌లైన్ ద్వారా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో శ్రీనివాసరావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జే.అనిల్ కుమార్, టి. రవికుమార్ పాల్గొన్నారు. పాఠశాలకు అందించిన సహాయానికి మండల విద్యాశాఖ తరఫున శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి డోనర్ యాప్ ద్వారా తమ వంతు సహకారం అందించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలేటి బిక్షమయ్య మాట్లాడుతూ, పాఠశాలకు సహాయం అందించే ప్రతి దాత పేరు డోనర్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలు అందుకున్న శ్రీనివాసరావు తన సేవలను భవిష్యత్తులోనూ పాఠశాలకు కొనసాగించాలని పాఠశాల తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోమిని బి., పాఠశాల సిబ్బంది షేక్ షాహిదాలీ, షేక్ రబ్బాని, షైక్ సత్తార్, అబ్దుల్ సుభాన్, పా మీద బేగం, మునీరా బేగం, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీలు పూర్తి, ప్రజా వేదికలో వివరాలు వెల్లడించిన డిఆర్పిలు

**●పారదర్శకతకు పెద్దపీట.. ప్రజలకు వివరించిన అధికారులు**

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి: పండు బాబు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 9: కైకలూరు మండలంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామాల్లో 2025-2026- మరియు 2026-2027 నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రక్రియ పూర్తయింది ఈ సందర్భంగా ప్రజా వేదికలో డిఆర్పిలు ఆడిట్లో పరిశీలించిన అంశాలు గుర్తించిన వివరాలు పథకం అమలు తీరుపై ప్రజలకు వివరణ ఇచ్చారు,

గ్రామాల్లో ఉపాధి హామీ పనుల అమలు, కూలీల హాజరు పనుల రికార్డులు, చెల్లింపులకు



సంబంధించిన వివరాలను పరిశీలించినట్లు డిఆర్పిలు ప్రజావేదికలో వివరించారు

పథకంలో పారదర్శకతను పెంపొందించడం నిధులు సక్రమంగా వినియోగించేలా చూడడం శ్రామికులకు న్యాయం జరిగేలా పర్యవేక్షించడం సోషల్ ఆడిట్ ప్రధాన ఉద్దేశం అని సంబంధిత అధికారులు పేర్కొన్నారు ఆడిట్లో గుర్తించిన అంశాలపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కైకలూరు మండల



ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి రామకృష్ణ డ్రైనేజీ డి ఈ సామాజిక తనిఖీ అధికారులు డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ పురుషోత్తం, ప్రోసిడింగ్ ఆఫీసర్ రాజశేఖర్, ఏపీ డి నిర్మల జ్యోతి, ఎంపీడీవో అప్పారావు, ఎస్ ఆర్ పి సత్యనారాయణ ఏపీఒ శరణ్ కుమార్, డిఆర్పిలు ధనలక్ష్మి, పుల్లారావు, మహేష్, పుల్లయ్య, గంగాధర్ రావు, మీన, రమేష్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# బీసీ హాస్టల్ విద్యార్థులకు రూ.2.50 లక్షల విలువైన పరుపులు, దిండ్లు, బెడ్‌షీట్లు వితరణ

**●మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని బీసీ కాలేజ్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 2.50 లక్షల విలువైన పరుపులు, దిండ్లు, బెడ్‌షీట్లను పంపిణీ చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి జన్మదినం సందర్భంగా బీసీ కాలేజ్ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు అవసరమైన పరుపులు, దిండ్లు, బెడ్‌షీట్లు అందించాలని కోరగా, వారి విజ్ఞప్తి మేరకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఈ కార్యక్రమానికి ముందుకొచ్చింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన వస్తువులను హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, టీడీపీ



నాయకులతో కలిసి నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తమ వంతు సహకారంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజం పట్ల సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కష్టపడి చదవాలని సూచించారు. విలువలతో కూడిన



విద్యను అభ్యసించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో కీలకమని, విద్యారంగంలో కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# దసరా ఉత్సవాల్లో బందోబస్తుకు ఏర్పాట్లు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.**

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం నుంచి నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రులతో పాటు జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యే వచ్చే అవకాశం ఉందని దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు అన్నారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్న దసరా



ఏర్పాట్లలో భాగంగా ఆయన ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబుతో పాటు పోలీసు బందోబస్తు నిర్వహించే ఏర్పాట్లపై చర్చించారు. అమ్మవారి సన్నిధిలో భక్తుల మానసికోల్లాసానికి నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనల వద్ద కావలసిన పోలీసు బందోబస్తుతో దుర్గాష్టమికి అంబరాన్నంటే సంబరాల్లో కావలసిన బందోబస్తుపై కూడా వారిరువురు చర్చించారు.

# జమిందారి భూముల అభ్యంతరాలు పై పాతపాడులో అవగాహన గ్రామసభ





**●రైతుల భూముల వివరాలు పేర్లను చదివి వినిపించిన అధికారులు**

**మొగల్తూరు అక్టోబర్ 9 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా కాళీపట్నం పరిధిలోని పాతపాడు గ్రామంలో శుక్రవారం భూముల సెటిల్మెంట్‌కు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యంతరాలకు తావు లేకుండా రైతులు సమర్పించిన భూముల వివరాలు, వారి పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. రైతులు సమర్పించిన భూముల వివరాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, వాటికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. భూముల వివరాల పరిశీలనలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత అంశాలపై అభ్యంతరాలను స్వీకరించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు.

రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో దాసరాజు కోరారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల తహసిల్దార్ షేక్ అహ్మద్ ఫరూక్. అధికారులు సిబ్బంది రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మనీషా హై స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలు

**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**

లక్కీరెడ్డి పల్లి టౌన్ లో వున్నా మనీషా హై స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాల కార్యక్రమం కరస్పండెంట్ చైతన్య రెడ్డి అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు పిల్లలు అమ్మవారి వేసధారణలో లక్కీరెడ్డి పల్లి బస్టాండ్ సర్కిల్ నందు నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకాటుకున్నాయి కారస్పాండెంట్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు పండగలలో ముఖ్య మైనవి కొన్ని వుంటాయి వాటిలో ప్రధానమైనది దసరా ఒకటి సెలవులను బాగా అశ్వదించవచ్చు అని ఆయన పేర్కొన్నారు ఈ పండగ చెడు పై మంచి విజయం సాధించిన రోజు అందువలన విజయదశమి అంటారు అని తెలిపాడు తొమ్మిది రోజులు దేవి నవరాత్రులు జరుపుకొని పదవ రోజు విజయదశమి పండగ ప్రజలు జరుపుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమం లో స్కూల్ ఉపాధ్యాని, ఉపాధ్యాయలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు





# కొండలమ్మ భక్తులకు అన్నప్రసాద వితరణ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.**



మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణలో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణను నిర్వహించారు. దాతలు మండలంలోని పెసరమిల్లి వాస్తవ్యులు కమ్మిలి వెంకట మోహన్‌రావు దంపతుల ఆర్థికసాయంతో కొండలమ్మ భక్తులకు ఈ అన్నప్రసాద వితరణను నిర్వహించినట్లు దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు పేర్కొన్నారు. దాతను శేష వస్త్రంతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ధర్మకర్తలు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 9 ;**









మాచర్ల పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కాలేజీ క్రీడా మైదానం నందు మండవ రవి ఆధ్వర్యంలో జరిగిన మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్-17,

రెంటచింతల వైస్ వెల్దుర్తి టీమ్స్, క్రికెట్ మ్యాచ్ కు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ముఖ్య అతిథిగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ రవి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వైద్యులు దేవుడితో సమానం.



**- ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలి.**
**- వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా 40 లక్షలతో సిహెచ్సి కి వైద్య పరికరాలు అందజేత.**
**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

నెల్లూరు, అక్టోబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ప్రజలకు వైద్యం అందించే వైద్యులు దేవుడితో సమానమని ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఓపికగా వైద్య సేవలు అందించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని సిహెచ్ లో 40 లక్షల రూపాయలు విలువైన వివిధ వైద్య పరికరాలను సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలని ఉద్దేశంతో ఇక్కడ మౌలిక వస్తలే ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా థైరాయిడ్ పరీక్షా మిషన్ను వివిధ పరికరాలు అందించడం జరిగిందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరాల నిమిత్తం ఏసేమనైనా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల. సుప్రజా మురళి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు. కమలాకర్ రెడ్డి, మోర్ల. మురళి, బత్తల. హరికృష్ణ, హాస్పిటల్ డైరెక్టర్ దొడ్ల. కోదండరాం రెడ్డి, కూటమి నాయకులు, కౌన్సిలర్లు, ఆసుపత్రి సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అపోహలు వద్దు రబీ సీజన్కు వరి నాట్లు వేసుకోవచ్చు.



**- భగవంతుని ఆశీస్సులతో వర్షాలు సకాలంలో పడతాయి.**
**- కూటమి ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారు.**
**- రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

నెల్లూరు, అక్టోబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.

డెల్టా ప్రాంతమైన కోవూరులో రబీసీజన్ కు రైతులు వరి నాట్లు వేసుకోవచ్చు అని కాకుంటే నీటి సాంద్రతను బట్టి వేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నాట్లు విషయంపై సంబంధిత అధికారులు సమీక్షలు నిర్వహించి రైతులకు సూచనలు ఇస్తారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని ఎన్నడూ లేని విధంగా ధాన్యం 28 వేల నుంచి30 వేల దాకా మద్దతు ధర లభించిందన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు ల్యాండ్ యాక్ట్ రద్దుచేసి,రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలును అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.

రైతులు సుభిక్షంగా ఉండేందుకురాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగాలు నిర్వహిస్తున్నామని దేవుడు కృపాకటాక్షాలతో వర్షాలు సైతం కురుస్తాయని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రైతులు, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజామురళి, వవ్వేరు బ్యాంక్ మాజీ చైర్మన్. సురా.శ్రీనివాసులు రెడ్డి,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు,బిజెపి రూరల్ అధ్యక్షులు సిద్ధన మనోహర్ రెడ్డి, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి,ఎంవి శేషయ్య,బత్తల హరికృష్ణ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయపడిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ను..
# పరామర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్ళి ఐపిఎస్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, అక్టోబర్ 9:

మాచర్ల నియోజకవర్గంలోని దుర్గి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ హెచ్సీ 577 జె. నర్సింహారావు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి ఐపీఎస్ శుక్రవారం నరసరావుపేట లోని గజ్జల బ్రహ్మారెడ్డి హాస్పటల్ వెళ్లి అక్కడ ట్రీట్మెంట్ పొందుతున్న నరసింహారావు ను పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింహారావు ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకుని,ఆయనత్వరగాకోలుకోవాలనిఆకాంక్షించారు.

అవసరమైన వైద్య సేవలు పొందుతూ తగిన విశ్రాంతి తీసుకోవాలని, వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా



ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఆపద సమయంలో సిబ్బందికి అండగా ఉంటామని ఎస్పీ భరోసా కల్పించారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

## నరసాపురం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





నరసాపురం అక్టోబర్ 09 జనసముద్రం ప్రతినిధి

శుక్రవారం నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ మరియు ఆర్డీఓ దాసిరాజు తో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను, అర్జీలను వారు స్వయంగా స్వీకరించారు.

ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్షించారు.

పౌర సేవలందించడంలో ఎలాంటి జాప్యం ప్రదర్శించరాదని, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపేలా అధికారులందరూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనను నేరుగా ప్రజల ముంగిటకు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ లక్ష్మీ అమ్మవారి సేవలో జూలకంటి..!
# శరన్నవరాత్రుల ఉత్సవాలపై సమీక్ష..!

జనసముద్రం,పల్నాడు జిల్లా ప్రతినిధి
,అక్కయ్య బుట్టి ,అక్టోబర్ 09

అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.

అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అనంతరం రానున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు లింగా బ్రహ్మయ్య,మునిగోటి



సత్యానారాయణ, యాగంటి వెంకటేశ్వర్లు, గరిణే రమేష్, యాగంటి నరేష్, కొమెరా దుర్గారావు, జక్కా రమేష్, వలి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీ నగర్ ప్రభుత్వ హైస్కూల్కు కార్పొరేట్ హంగులు








**- రూ.9.69 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునికీకరణకు ముందుకొచ్చిన జిగ్మా కంపెనీ**
**- పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ**

నెల్లూరు, అక్టోబరు 9: జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ఏసీ నగర్లో ఉన్న మల్లెల సంజీవయ్య ప్రభుత్వ హైస్కూల్ను రూ. 9.69 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించేందుకు జిగ్మా కంపెనీ ముందుకొచ్చిందని వెల్లడించారు. శుక్రవారం తన కుమార్తె పొంగూరు షరణితో కలిసి పాఠశాల ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

పాఠశాలకు చేరుకున్న మంత్రి నారాయణకు విద్యార్థులుఘనస్వాగతం పలికారు. విద్యాప్రదాతకు పూలవర్షంతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

అనంతరం నూతన విద్యాకమిటీ సభ్యులను మంత్రి సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన అభివృద్ధిపనులనుముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు సహకారంతో తిరిగి ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి,

పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సదుపాయాలను విద్యార్థులు

సద్వినియోగం చేసుకుని బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**విద్యతోనే పేదరికంపై విజయం**

మంత్రి కుమార్తె పొంగూరు షరణి మాట్లాడుతూ తన తండ్రి స్టాటిస్టిక్స్లో గోల్డ్ మెడలిస్ట్ అని, విద్యకు ఆయన ఎంత ప్రాధాన్యమిస్తారో అందరికీ తెలుసన్నారు. తాను చిన్నతనంలో అనుభవించిన పేదరికం,కష్టాలుపేదవిద్యార్థులకుఎదురుకాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, ఖగోళశాస్త్రంపై అవగాహన పెంచేందుకు ఆస్ట్రో ల్యాబ్లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, దాతలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలలు**

జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు మాట్లాడుతూ నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ సంకల్పించారని తెలిపారు. ఆయన ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పిస్తున్నారని, తద్వారా పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు.

**వైకుంఠపురం పాఠశాల పరిశీలన**

అనంతరం మంత్రి నారాయణ వైకుంఠపురంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలోని సదుపాయాలను సమీక్షించి, ఆధునికీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వాతావరణం, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్, ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ, జిగ్మా కంపెనీ ప్రతినిధి శంకర్ నారాయణ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, కార్పొరేటర్ కర్తం ప్రతాప్రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి పల్లె పండగతో శ్రీకారం

**- అభివృద్ధి పనులతో కళకళలాడుతున్న నియోజకవర్గంలోని గ్రామాలు**
**- భీమవరం మండలంలోని వెంప, శ్రీరామపురం, తుందుర్రు, బేతపూడి కరుకువాడ గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం అక్టోబర్ 09
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంతో గ్రామాలు సరికొత్త అభివృద్ధి పనులతో కళకళలాడుతున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం భీమవరం మండలం వెంప, శ్రీరామపురం, తుందుర్రు, బేతపూడి పంచాయతీ కరుకువాడ గ్రామంలో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన, పలు రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. శ్రీరామపురంలో మైక్రో వాటర్ ప్లాంట్ ను,



ప్రాథమిక పాఠశాల భవనంను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో కొత్తగా సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు, అధునాతన డ్రైనేజీ వ్యవస్థలను నిర్మిస్తున్నామని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పల్లె పండగతో శ్రీకారం చుట్టమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం ఏకంగా రూ. 11,085 కోట్ల భారీ నిధులను కేటాయించిందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట



సీతారామలక్ష్మి మాట్లాడుతూ పల్లె పండుగ 3.0లో గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని, కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే పల్లె పండుగ ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి
# జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

నరసాపురం అక్టోబర్ 09
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, సంబంధిత అధికారులను ఆదేశించారు. నరసాపురం నియోజకవర్గంలో ఒక నెల నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 3 విడత ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కలసి, భూ సమస్యలు, ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, పారిశుధ్యం, మత్స్య శాఖ, మరియు తదితర ఇతర అంశాలపై 69 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ,రెవెన్యూ క్లినిక్ లు, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలుపై స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలు,

భూ వివాదాలు, భూ రికార్డుల సవరణలు, ఇతర రెవెన్యూ అంశాలపై నిర్వహించే రెవెన్యూ క్లినిక్ల ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిశీలించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా ప్రతి అర్జీ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి అవకాశం ఉన్న అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించి,



తీసుకున్న చర్యలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. పరిష్కరించి నట్లు నమోదు చేయడమే కాకుండా సమస్య పరిష్కారమైందా లేదా అనే అంశాన్ని కూడా అధికారులు నిర్ధారించు కోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలును అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధికారులు ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 3 విడతలగా పి జి ఆర్ ఎస్ లో అందిన ప్రతి అర్జీ నీ క్షుణ్ణంగా పరిశీలించి సమస్య స్వభావాన్ని అర్థం చేసుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

**స్వీకరించిన ఫిర్యాదుల్లో కొన్ని**

జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ ఎఫ్ డి బి) వారు ,పశ్చిమగోదావరి జిల్లా కోస్తాకు సంబంధించిన బ్రా క్రిష్ వాటర్ ఏరియాను ఆక్వా క్లస్టర్ గా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని నరసాపురం నియోజకవర్గ తీర ప్రాంతం, ఆక్వా రైతుల సంఘం అధ్యక్షులు కటకం శెట్టి మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.

నరసాపురం పట్టణం 3 వ వార్డు ప్రజలు, జానకి హాస్పటల్ వెనుక వీధి కొద్దిపాటి వర్షానికి రోడ్డు మునిగి, నడిచి వెళ్లే వారికి ద్విచక్ర వాహనములు వెళ్ళుటకు చాలా ఇబ్బందికరంగా ఉంది రోడ్డు ఎత్తు పెంచాలని నరసాపురం మండలం నవరసపురం గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 190/1,190/7 లో నా భూమి ఆన్లైన్ యందు వేరే వారి ఆధార్ నెంబరు లో చూపిస్తున్నది,పరిశీలించి నా పేరున ఉన్న ఆధార్ నెంబర్ కి సరిచేయాలని యలమంచిలి మండలం చించినాడ గ్రామం నుండి రుద్రరాజు సీతాకుమారి కోరారు.

మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామం నుండి కత్తులు వెంకట నరసమ్మ వృద్ధాప్యంలో ఉన్న తనను మోసము చేసి తన పేరును ఉన్న ఆస్తి కుమారులు పేరున రాయించుకుని బయటకు గెంటివేసారని న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై. దోసిరెడ్డి, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి వెంకటలక్ష్మి, డి ఎల్ డి ఓ ఎం శ్యామల,మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్రామిరెడ్డి,నరసాపురం మొగల్తూరు తాహసిల్దార్లు నాగార్జున, ఫరూక్, ఎంపీడీవో లు ఎం ఎన్ రెడ్డి, త్రిశూలపాణి, మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పోత్తూరీ రామరాజు, వివిధ శాఖల జిల్లా , డివిజన్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,అక్టోబర్ ,10,2026

# గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## అత్తిలి మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అరిమిల్లు రాధాకృష్ణ





**తణుకు అక్టోబర్ 09 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

అత్తిలి మండలంలో రూ.2.24 కోట్లతో పంచాయతీరాజ్, పల్లె పండుగ 3.0, ఆర్డబ్ల్యూఎస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అత్తిలి మండలం లో గుమ్మంపాడు, వరిగేడు,బల్లిపాడు, ఉరదాలపాలెం, అత్తిలి తదితర గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యం! గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. 2027 నాటికి ప్రతి ఇంటికీ గోదావరి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

## -ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లక్ష్మణమూర్తి డిమాండ్.




**కుందుర్పి అక్టోబర్ 9,జనసముద్రం న్యూస్:**

వీఆర్ఏలు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మద్దతు తెలిపారు. వీఆర్ఏల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏలకు న్యాయంగా అందాల్సిన వేతనాలను చెల్లించడంతో పాటు, వారు చేస్తున్న డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, వారి ఇబ్బందులను గుర్తించి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీఆర్ఏల డిమాండ్లను కూటమి ప్రభుత్వం తక్షణమే అంగీకరించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అన్ని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. వీఆర్ఏలకు న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాలు వారికి అండగా నిలుస్తాయని లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కివర్ల పంచాయతీ గజ్జెలగరువులో పట్టాల పంపిణీ

## పట్టాలు అందుకున్న గ్రామస్థులు.. పాల్గొన్న కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు





**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్: 9**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ పరిధిలోని గజ్జెలగరువు గ్రామంలో పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డుంబరి దేముడు, కర్రి శేష బుజ్జిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోట నాగేష్, లక్ష్మణరావు, నూకరాజు, బీజేపీ నాయకులు సత్యారావు పాల్గొన్నారు. అలాగే వీఆర్వో రామకృష్ణ కార్యక్రమంలో పాల్గొని రెవెన్యూ శాఖ తరఫున సహకరించారు. గ్రామస్థులకు పట్టాలు అందజేసే కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మాచర్లలో రింగ్ రోడ్డు రాక్స్ 41 పరుగుల తేడాతో విజయం




**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్కయ్య బుట్టి,,అక్టోబర్ 09**

మాచర్లలో శుక్రవారంరోజు ఉదయం జరిగిన క్రికెట్ మ్యాచ్18లో రింగ్ రోడ్డు రాక్స్ జట్టు, బ్లాక్ స్క్వాడ్ మాచర్ల జట్టుపై 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను మాజీ కౌన్సిలర్ షేక్ జానీ భాష టాస్ వేసి ప్రారంభించారు.

మొదట బ్యాటింగ్ చేసిన రింగ్ రోడ్డు రాక్స్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసి బలమైన లక్ష్యాన్ని నిర్ణయించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బ్లాక్ స్క్వాడ్ మాచర్ల జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో రింగ్ రోడ్డు రాక్స్ జట్టు 41 పరుగుల విజయాన్ని నమోదు చేసింది.

ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రింగ్ రోడ్డు రాక్స్ క్రీడాకారుడు సాండీ రాజ్‌ను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు. అతనికి మాచర్ల మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అల్లి సురేష్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధంకండి..!

# దుర్గి మండల నాయకులకు ముఖాముఖి..!





**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి అక్కయ్య బుట్టి,అక్టోబర్ 09.**

2024 సాధారణ ఎన్నికల్లో చూపించిన స్ఫూర్తితోనే రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కూటమి పార్టీల శ్రేణులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు. సమిష్టిగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి.., కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమి పార్టీల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మునిగోటి సత్యానారాయణ, పులి హరి, యాగంటి నరేష్, కొమెర దుర్గారావు, జక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసా- :మంత్రి నారాయణ

- **నెల్లూరు సిటీలో 50 మందికి రూ.31.34 లక్షల ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారాయణ**
- **ఇప్పటివరకు 579 మందికి రూ.5.19 కోట్లకు పైగా సాయం**



**నెల్లూరు:అక్టోబర్:9. జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆర్థిక భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు శుక్రవారం చింతారెడ్డిపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 50 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.31,34,707 విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు ఈ సాయం ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన వారికి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికే చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇప్పటివరకు 579 మందికి రూ.5,19,34,509 విలువైన సీఎం సహాయనిధిచెక్కులుపంపిణీ చేసినట్లు వెల్లడించారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక ఇబ్బందులనుపరిగణనలోకి తీసుకుని, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారని తెలిపారు.

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు అడిగిన వెంటనే ఆర్థిక సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య ఖర్చుల భారం కారణంగా ఏ పేద కుటుంబమూ ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా బాధితులకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యంపై వైసీపీ అణచివేత ద్రోరణి..!

- **ప్రాథమిక హక్కులను హరించి.. రాజ్యాంగం కూనీ..!**
- **మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మందనందరెడ్డి**





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , అక్కయ్య బుట్టి,,అక్టోబర్ 09.**

ప్రజాస్వామ్యంపై వైసీపీ అణచివేత ద్రోరణిని రాష్ట్ర ప్రజలు మరవరని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని పర్యటించిన ఆయన, మీ భూమి.., మీ హక్కు పథకం ద్వారా రీ సర్వే లో ప్రభుత్వం మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ముందుగా రాజానగరం గ్రామంలో రెవిన్యూ శాఖ అధికారులు నిర్వహించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో 1215 పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం దుర్గి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1426 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు.

**ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ** ప్రజలు వేసిన ఒక్క ఓటుతో ప్రజాప్రభుత్వం ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ఒక్క ఓటు సంక్షేమాన్ని ఇంటికి నడిపించింది.., వీధుల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించింది.., పచ్చని గ్రామాల్లో శాంతిని నెలకొల్పింది.., పట్టణాల్లో రౌడీలను తరిమికొట్టింది.., రక్తసిక్తంగా మారి వ్యవస్థను మార్చి.., అహింసా మార్గంలో ప్రగతిని సాధిస్తోంది.

విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి పెట్టుబడులు తెచ్చి.., ఉపాధి, ఉద్యోగావకాశాలను అందిస్తోందని జూలకంటి పునరుద్ఘాటించారు. జగన్ రెడ్డి దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ వ్యవహారంలో వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం ద్వారా తాగునీటి ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. త్వరలో వరకిపూడిశెల నిర్మాణ పనులకు భూమిపూజ జరుగుతోందని ధీమా వ్యక్తం చేశారు. కులాలు మతాలు మధ్య చిచ్చుపెట్టి, వేడుక చూడడం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పరిపాటిగా మారిందని దుయ్యపట్టారు. ప్రాథమిక హక్కులను హరించి.. రాజ్యాంగం కూనీ చేసిన వైసీపీని స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, మాచర్ల నియోజకవర్గం తాను ప్రగతి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు నిమ్మల శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లికార్జునరావు, లింగా బ్రహ్మయ్య, మునిగోటి సత్యనారాయణ, జానికీ రామయ్య, పులి హరి, రుద్రాల రవి, తోటకూర శ్రీనివాసరావు,జక్కా రమేష్, వలి, ఆదినారాయణ, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హతల గురించి మాట్లాడే ముందు చరిత్ర తెలుసుకో.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి రూప్ కుమార్ యాదవ్ కౌంటర్

- **కార్పొరేషన్ రూపాయి వాడినట్లు నిరూపిస్తే ఛాలెంజ్.**
- **సవాల్ విసిరిన రూప్ కుమార్ యాదవ్**
- **రిజర్వేషన్లు రాకుండానే క్యాండిడేటా? వైఎస్సార్సీపీ రాజకీయ అపరిపక్వతపై విమర్శలు.**
- **గతంలో వైఎస్సార్సీపీ హయాంలోనే ఓబులేష్ నందన్‌కు పదవులు ఇచ్చినట్లు గుర్తుచేసిన రూప్ కుమార్**
- **ఎన్నికల వేళ బీసీ గర్జనలు అంటూ వైఎస్సార్సీపీ మళ్లీ నాటకాలు ఆడుతోంది: రూప్**



**నెల్లూరు, అక్టోబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిన్న వైఎస్సార్సీపీ నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్ రెడ్డి చేసిన విమర్శలకు రూప్ కుమార్ యాదవ్ ఘాటుగా సమాధానమిచ్చారు.కమిషనర్ నియామకం, ఆయన అర్హతలపై సుదీర్ఘ ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రశేఖర్ రెడ్డికి అసలు అర్హతల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని రూప్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఇదే బొబులేష్ నందన్ ని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించింది నిజం కాదా అని నిలదీశారు.అంతేకాకుండా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా వైఎస్సార్ కడపకు వైస్ ఛైర్మన్‌గా కూడా రెండేళ్ల పాటు ఇదే ఓబులేష్ నందన్ పనిచేశారని గుర్తుచేశారు.అప్పట్లో చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లో లేకపోవడం వల్లే ఈ విషయాలు తెలియలేదని, నోటికొచ్చినట్లు మాట్లాడకుండా తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.కమిషనర్‌గా ఎవరిని నియమించాలి, ఎవరితో పనిచేయించుకోవాలనేది ప్రభుత్వ ఇష్టమని, నిబంధనలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతిపక్ష వైఎస్సార్సీపీ నేతలకునచ్చినట్లు అధికారులను నియమించాలంటే ఈ ప్రభుత్వంలో కుదరదని తేల్చిచెప్పారు. గ్రూప్-1 సాధించి ఉన్నత చదువులు చదివిన ఒక అధికారిపై ఇలాంటి విమర్శలు చేయడం తగదని, కమిషనర్ పనితీరును నెల్లూరు ప్రజలు చూస్తున్నారని తెలిపారు.మంత్రి నారాయణ పై ప్రతీసారీ విఆర్ హై స్కూళ్ల బస్సులు, చెట్లు, కాంపాక్టర్లు, స్వీపింగ్ మెషిన్లు అంటూ ఒకే రకమైన పాత విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఉదయం కూడా బాలాజీ నగర్‌లోని ఎంఎస్ఎం హైస్కూల్ అభివృద్ధికి 10 కోట్ల అంచనాతో నారాయణ శంకుస్థాపన చేశారని వివరించారు. నెల్లూరు నగరంలోని ప్రతీ ప్రభుత్వ హైస్కూళ్లను దాదాపు 10 కోట్లకు పైగా అంచనాతో, తమకున్న విస్తృత పరిచయాలు, సంబంధాలతో నారాయణ అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు..కార్పొరేషన్ డబ్బుల నుంచి ఒక్క రూపాయి కూడా విఆర్ హై స్కూల్‌కే కాకుండా ఏ ప్రభుత్వ స్కూల్‌కూ ఖర్చు పెట్టలేదని స్పష్టం చేశారు.బస్సుల రవాణాకు లేదా అద్దెలకు కార్పొరేషన్ నిధుల నుంచి లక్ష డ్రా చేసినట్లు నిరూపిస్తే ఏం చెప్పినా చేస్తామని సవాల్ విసిరారు. విఆర్ హై స్కూల్ నిర్వహణ కోసం ప్రతీ నెల నారాయణ తమ సొంత డబ్బులు లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం మీ జీవితంలో ఎప్పుడైనా 20 వేలు అయినా ఖర్చు పెట్టారా అని చంద్రశేఖర్ రెడ్డిని ప్రశ్నించారు. అక్రమంగా డబ్బులు సంపాదించాల్సిన కర్మ నారాయణ కుటుంబానికి లేదని, సొంత కష్టార్జితాన్ని ప్రజల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. కళ్లకు గంతలు కట్టుకోకుండా అభివృద్ధిని చూడాలని, టీవీల్లో పాత టేపులు ప్లే చేయడం కాదని ఎద్దేవా చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకుండానే వైఎస్సార్సీపీ అభ్యర్థిని ప్రకటించడం వారి రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు.తమ 30 ఏళ్ల రాజకీయ జీవితంలో రిజర్వేషన్ రాకముందే అభ్యర్థిని ప్రకటించడం ఎప్పుడూ చూడలేదన్నారు. ఓసీ అభ్యర్థి అని విజయ్ కుమార్ రెడ్డి పేరు చెప్పిన వైఎస్సార్సీపీ నేతలు, బీసీ లేదా ఎస్సీ అభ్యర్థుల పేర్లను ఎందుకు ప్రకటించలేదని సూటిగా ప్రశ్నించారు. ఇది బీసీ, ఎస్సీ వర్గాల పట్ల వైఎస్సార్సీపీకి ఉన్న చిన్నచూపేనని విమర్శించారు. ఎన్నికలు వస్తున్నాయనే మళ్లీ బీసీలను మోసం చేయడానికి బీసీ గర్జనలు పేరిట నాటకాలాడుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తూ లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తున్నారని, ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపే ఉన్నారని చెప్పారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వైఎస్సార్సీపీకి తగిన గుణపాఠం చెప్పి, కూటమి ప్రభుత్వానికి మరియు నారాయణ కి మద్దతుగా స్పష్టమైన తీర్పు ఇస్తారని రూప్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు , కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, నాయకులు జహీర్, తిరుమల నాయుడు, మైనుద్దీన్, కువ్వరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు శోభాయమానంగా ఏర్పాట్లు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.**

దసరా శరన్నవరాత్ర మహోత్సవాలకు వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ సన్నిధిలో భక్తులకు దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తలు చేస్తున్న ఏర్పాట్లు శోభాయమానంగా మారాయి. అమ్మవారి ఆలయం ఎదుట ఎంఎన్‌కే రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అవరోధం లేకుండా భారీ ఎత్తున వాటర్ ప్రూఫ్ టెంట్లను అందంగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. అదే విధంగా అమ్మవారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పందిళ్లు నవరాత్రులకు విచ్చేసే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఏర్పాటు చేశారు.

# దసరా సెలవుల్లో మైనర్లపై ప్రత్యేక నిఘా



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్09,జనసముద్రం న్యూస్ :**
దసరా సెలవుల నేపథ్యంలో మైనర్ బాలికల భద్రత, సోషల్ మీడియా మోసాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ ఎల్. శ్రీను నాయక్ విజ్ఞప్తి చేశారు. ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా పరిచయాలతో మైనర్ బాలికలు ప్రేమ పేరుతో ఇల్లు వదిలి వెళ్లిపోవడం వల్ల తీవ్ర చట్టపరమైన పర్యవసానాలు ఉంటాయని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండని బాలికలను తీసుకెళ్తే అంగీకారంతో సంబంధం లేకుండా బిఎన్ఎస్ సెక్షన్ 137 కింద కిడ్నాప్ కేసు, శారీరకంగా కలిస్తే రేప్ మరియు పోక్సో కేసులు నమోదవుతాయని తెలిపారు. నేరం రుజువైతే 20 ఏళ్ల వరకు కఠిన జైలు శిక్ష పడుతుందని పేర్కొన్నారు. అలాగే సెలవుల్లో మైనర్లపై అసాంఘిక శక్తుల నుండి ముప్పు ఉండే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులు పిల్లల ఫోన్లు, స్నేహితుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.

# రైతు బజార్‌లో అపరిశుభ్రతకు అడ్డుకట్ట ఎక్కడ..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.**
కూరగాయల విక్రయ ప్రాంతంలో గుట్కా నమిలి ఉమ్మివేస్తున్న వ్యక్తి అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు
గుడివాడ రైతు బజార్‌లో కూరగాయల విక్రయ ప్రాంతంలో అపరిశుభ్రతకు కారణమవుతున్న ఘటనపై ప్రజలు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని చెప్పి సెప్టెంబర్ 13వ తేదీన పేపర్లో వార్త ప్రచురించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెలిపిన ఇంతవరకు స్పందించని అధికారులు
అధికారుల ఈ నిర్లక్ష్య దొరనిపై ప్రజలు మండిపడుతున్నారు అధికారులు ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటి చర్య తీసుకోకపోవడంపై ప్రజలలో తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది. మరోవైపు అస్సలు మార్కెట్ అధికారులు అందరు కలిసే ఆ వ్యక్తికి అన్ని విషయాలలో
కొమ్ముకాస్తున్నారు అనే వార్తలు ప్రజల మధ్య నుండి వినిపిస్తున్నాయి.
కూరగాయలు, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలను విక్రయించే ప్రదేశాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, ఈ తరహా చర్యలు చోటుచేసుకోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతు బజార్‌లో పరిశుభ్రత, ఆహార భద్రత నిబంధనలను అమలు చేయాల్సిన మార్కెట్ అధికారులు పేపర్లో వార్త వచ్చిన తరువాత కూడా ఇటువంటి ఘటనలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. రైతు బజార్‌లోని విక్రయ ప్రాంతాలను అధికారులు వెంటనే తనిఖీ చేసి, గుట్కా/పాన్ నమిలి ఉమ్మివేయడం వంటి చర్యలను అరికట్టడంతో పాటు, పరిశుభ్రత నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన రైతు బజార్‌లో ఇలాంటి నిర్లక్ష్యానికి ఇకనైనా అధికారులు అడ్డుకట్ట వేస్తారా? లేక ఫిర్యాదులు వచ్చినా చూసీచూడనట్లు వ్యవహరిస్తారా? అన్నది వేచి చూడాలి.

# స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి: జక్కంపూడి రాజా



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 09/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉన్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం సీతానగరంలో మండల పార్టీ అధ్యక్షుడు గంట శ్రీనివాసరావు నివాసంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న సమర్థులైన అభ్యర్థులను ముందుగానే గుర్తించాలని సూచించారు. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని, రిజర్వుడు స్థానాల అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గంట శ్రీనివాసరావు, కరుటూరి హరిబాబు, పెందుర్తి దేవదాస్, కవల కృష్ణమూర్తి, డాక్టర్ పెదపాటి రమేష్ బాబు, ముదునూరి సురేష్ రాజు, చలమల్ల సుజిరాజు, గుర్రాల జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# రేపట్నించి దసరా ఉత్సవాలు..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.**
మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు దసరా నవరాత్రుల మహోత్సవాలు జరుగనున్నాయి.
ఈ ఉత్సవాల పోస్టర్లను శుక్రవారం దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ఈవో ఆకుల కొండలరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతులపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థాన ముఖ్య అర్చక స్వామి ఆర్.ఎస్.సి.ఎస్.సంతోష్ శర్మ పాల్గొన్నారు.

# ముగ్గుళ్ళలో ఘనంగా అన్నసమారాధన



**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 09/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలం ముగ్గుళ్ళ గ్రామం అంబేద్కర్ సెంటర్ నందు గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. సుమారు 1,500 మంది భక్తులు ఈ అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మట్టాడి రామ తులసి, గూడపాటి జయరామ్, సాంబేలపు బాలయోగి, దాసరి సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మధ్య తులసి బాబు జన్మదిన వేడుకలు.

**జనసముద్రం న్యూస్ అక్టోబర్.09. గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం**
విద్యార్థుల సౌకర్యార్థం రెండు స్టాండ్ ఫ్యాన్ల వితరణ గుడివాడ పట్టణంలోని చౌదరీపేటలో ఉన్న శిరీష మానసిక వికాస కేంద్రం (రిహాబిలిటేషన్ సెంటర్)లో కామేపల్లి తులసి బాబు జన్మదిన వేడుకలను పంచకర్ల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు పంపిణీ చేశారు.
వేడుకల్లో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో సరైన గాలి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని నిర్వాహకులు మహేష్ మిత్రబృందం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన పంచకర్ల మహేష్ మరియు మిత్ర బృందం తన వంతు




సహాయంగా పాఠశాలకు రెండు స్టాండ్ ఫ్యాన్లను అందజేశారు. చిన్నారుల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే విధంగా సహాయం అందించడం పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మహేష్ మిత్రబృందం మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తులో ఏవైనా అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పంచకర్ల మహేష్ మిత్రబృందం సభ్యులు బోయిన అజయ్ కృష్ణ, అన్వర్ షేక్, తెర్లి రాజేష్, దేవరపల్లి దిలీప్, బొప్పన్ నిఖిత్, యశ్వంత్ యాదవ్, హర్ష యాదవ్, సాయి,శౌంఠి వినయ్,గుర్రాల అరవింద్,
సమ్మెట వరుణ్,మచ్చ హరి,పెద్ది జాన్,కొత్తూరు బాబు,మదన్ కళ్యాణ్,చిటికెల రాంపండు, పోలుకొండ దేవి వరప్రసాద్ తదితరులు
ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# సమృద్ధిగా వర్షాలు కురిసి సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలి

- **వర్షాభావ పరిస్థితుల నుంచి రైతాంగాన్ని, ప్రజలను రక్షించాలని ప్రత్యేక ప్రార్థనలు.**
- **ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.**
- **మతాలకు అతీతంగా యావత్ మానవాళి సంక్షేమం కోసం సామూహిక నమాజ్.**
- **ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్.**





**నెల్లూరు, అక్టోబర్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో శుక్రవారం నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేట సమీపంలో పెన్నానది తీరాన ప్రత్యేక సామూహిక నమాజ్ (నమాజ్-ఏ-ఇస్తిస్కా) నిర్వహించారు. నమాజ్ లో ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొని, సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సస్యశ్యామలంగామారాలనిఅల్లాహ్‌ను ప్రార్థించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**
ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో ఒకవైపు వర్షాభావం, మరోవైపు ఆకస్మిక భారీ వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాలు లేక పంటలు పండక రైతులు నష్టపోతుండగా, తాగునీటి కొరత ప్రజలను వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.
భగవంతుని కరుణ అపారమైనదని, ఒక్క తల్లి ప్రేమనే కొలవలేమని, అలాంటిది డెబ్బై మంది తల్లుల ప్రేమకన్నా మిన్నగా అల్లాహ్ మానవాళిపై కరుణ చూపుతాడని పెద్దలు చెబుతుంటారని పేర్కొన్నారు.
అంతటి దయామయుడైన భగవంతుడు మానవాళికి కష్టాలు కలగాలని కోరుకోడని, అందరి శ్రేయస్సునే ఆకాంక్షిస్తాడన్నారు.
ప్రకృతి సమతుల్యత దెబ్బతినడానికి పర్యావరణ కాలుష్యం, సహజ వనరుల విధ్వంసం వంటి మానవుని బాధ్యతారాహిత్య చర్యలు కూడా కారణమని, ప్రకృతి పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ ప్రార్థనలు మతాలకు అతీతంగా యావత్ మానవాళి సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. ఏ రైతూ వర్షాలు లేక కన్నీరు పెట్టుకోకూడదని, ఏ కుటుంబమూ తాగునీటి కోసం అల్లాడకూడదని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలన్నదే ఈ ప్రార్థనల ఉద్దేశమన్నారు. తెలిసీ తెలియక చేసిన తప్పులకు బాధ్యత వహించి, వాటిని సరిదిద్దుకుంటూ క్షమాపణ కోరాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి మానవాళిని రక్షించి వీలైనంత త్వరగా సమృద్ధిగా వర్షాలు కురిపించాలని అల్లాహ్‌ను వేడుకున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర ప్రార్థనలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొంటూ, ప్రత్యేక నమాజ్ ఏర్పాటు చేసిన మౌలానా ఇలియాస్‌కు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులందరినీ అభినందించారు.

# బీసీలకు 34% రిజర్వేషన్ల విషయంలో టీడీపీ కట్టుబడి ఉంది

# నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు

**నరసాపురం అక్టోబర్ 09 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్‌తో కలిసి బీసీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, వారి రాజకీయ ప్రాతినిధ్యం, వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం తదితర అంశాలపై నాయకులు మాట్లాడారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. చట్టపరమైన అడ్డంకులు ఎదురైనప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి న్యాయం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, వారి రాజకీయ, సామాజిక అభ్యున్నతికి



తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని తెలిపారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించి, వారు
ప్రజాప్రతినిధులుగా ఎదిగేందుకు మార్గం సుగమం చేయడం తెలుగుదేశం పార్టీ విధానమని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశానికి ఆటంకాలు ఏర్పడటంతో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఈ రిజర్వేషన్లు అమలై ఉంటే సుమారు 16,800 మంది బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశం లభించేదని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మేయర్లు, జెడ్పీ చైర్మన్లుగా బీసీలు ఎదిగే అవకాశాలకు ఆటంకం కలగడం బాధాకరమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారికి రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని నాయకులు పేర్కొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, పొన్నాల నాగబాబు, తిరుమాని శశిదేవి, తిరుమాని గొవిందరాజు, దొంగ పద్మారావు, కొప్పాడి సత్యనారాయణ, నాగిడి రాంబాబు, మావూరి ఆనంద్ కుమార్, ముంగడ శివ, నాట్ర నరేష్, కొప్పినేని శ్రీనివాస్ రావు, పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మాన్యశ్రీ కాన్షీరామ్ 20వ వర్ధంతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 9:**
మాచర్ల పట్టణంలో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు బహుజన నాయకుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 20వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్ మాన్యశ్రీ కాన్షీరామ్ కొనసాగిద్దాం కాన్షిరాం ఆశయాలను అంటూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. బహుజనుల రాజ్యాధికారం కోసం జీవితాంతం పోరాడిన రాజకీయ నాయకుడు బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షిరాం అని, బహుజనులంతా ఆయనను పూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.
దళిత బహుజనుల సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే నొక్కి చెప్పిన మహానుభావుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్
డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..**
భారతదేశంలో పంజాబ్ రాష్ట్రంలోని రూపా నగర్ జిల్లాలో 1934 మార్చి 15న జన్మించారని భారతదేశమంతా తిరిగి అన్ని కులాలను ఏకం చేసి వారందరినీ బహుజన్ కులాలుగా పేరు పెట్టి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దళిత బహుజనులకు రాజ్యాధికారాన్ని రుచి చూపించినటువంటి రాజకీయ నాయకుడు సంఘసంస్కర్త కాన్షిరాం అని ఆయన ఈ దేశంలో కులనిర్మూలన, బహుజనుల రాజ్యాధికారం మరియు రాజ్యాధికారం కోసం జీవితాంతం పోరాడినటువంటి వ్యక్తి అని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కుమారి మాయావతిని ఐదుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు
ఈకార్యక్రమంలో సీనియర్ మాజీ బీఎస్పీ నాయకుడు కలివెల రామయ్య, సీనియర్ దళిత నాయకులు ఆరుమల్ల ఇశ్రాయేలు, మీసాల ప్రసాదు తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.

# బీసీలకు 34% రిజర్వేషన్ల విషయంలో టీడీపీ కట్టుబడి ఉంది

## నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు

నరసాపురం అక్టోబర్ 09
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్‌తో కలిసి బీసీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, వారి రాజకీయ ప్రాతినిధ్యం, వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం తదితర అంశాలపై నాయకులు మాట్లాడారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. చట్టపరమైన అడ్డంకులు ఎదురైనప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి న్యాయం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, వారి రాజకీయ,



సామాజిక అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందని తెలిపారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించి, వారు ప్రజాప్రతినిధులుగా ఎదిగేందుకు మార్గం సుగమం చేయడం తెలుగుదేశం పార్టీ విధానమని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశానికి ఆటంకాలు ఏర్పడటంతో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఈ రిజర్వేషన్లు అమలై ఉంటే సుమారు 16,800 మంది బీసీలకు రాజకీయంగా ఎదిగే అవకాశం లభించేదని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మేయర్లు, జెడ్పీ చైర్మన్లుగా బీసీలు ఎదిగే అవకాశాలకు ఆటంకం కలగడం బాధాకరమని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారికి రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని నాయకులు పేర్కొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, పొన్నాల నాగబాబు, తిరుమాని శశిదేవి, తిరుమాని గొవిందరాజు, దొంగ పద్మారావు, కొప్పాడి సత్యనారాయణ, నాగిడి రాంబాబు, మావూరి ఆనంద్ కుమార్, ముంగడ శివ, నాట్ర నరేష్, కొప్పినేని శ్రీనివాస్ రావు, పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని అధిగమిస్తేనే మానసిక ఆరోగ్యం

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన సదస్సు

జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 9:

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (అక్టోబర్ 10) సందర్భంగా దమ్మాలపాడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు అవగాహన సదస్సుతో పాటు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

విద్యార్థులకు కౌన్సెలింగ్ అవసరం

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సిద్దయ్య పాల్గొన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్లను నియమించడం అభినందనీయమని ఆయన అన్నారు. పరీక్షల ఒత్తిడి, భయాందోళనలు, ఒంటరితనం, భవిష్యత్తు గురించిన ఆందోళనలను అధిగమించడానికి విద్యార్థులకు సరైన మార్గనిర్దేశకత్వం మరియు కౌన్సెలింగ్ అవసరమని విశ్లేషించారు.

పోటీల్లో విద్యార్థుల ఉత్సాహం





డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యంపై అవగాహన అత్యవసరమని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర కెరీర్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం పి.ఎం.యు కో-ఆర్డినేటర్ డా. కె.పి. వెంకట సుబ్బయ్య సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు.

వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. "మెరుగైన మానసిక ఆరోగ్య సాధనే మా లక్ష్యం" అని వారు ప్రతిజ్ఞ చేశారు.

**బహుమతుల ప్రదానం**

పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయులు ఎన్. సిద్దయ్య అందజేశారు. ఈ సదస్సులో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2026 అధికారిక అంశం "అనుభవాలు వినిపించాలి: నిజమైన స్వరాలు, నిజమైన మార్పు" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.

నివేదిక: డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి. శ్రీనివాసరావు
ప్రధానోపాధ్యాయులు: ఎన్. సిద్దయ్య

# కొలిచిన భక్తులకు కొండంత అండ కొండలమ్మ

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి
సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.

వ్యాపారం, ఉద్యోగం, సంతానం, వివాహం, రాజకీయ పదవులు, పారిశ్రామికం, సినిమా అవకాశాలు ఒకటేమిటి? ఏ రంగానికి చెందిన వారైనా అమ్మ వద్ద తలచుకుంటే తల వైపున ఉండి వారికి మండలంలోని వేమవరం కొండలమ్మ తల్లి వరాల జల్లు కురిపిస్తున్నారు. బిడ్డ పుట్టినా, పెళ్లి జరిగినా పిల్లాపాపలు, నూతన వధూవరులు తమ కోర్కెలు తీరాక తల్లి సన్నిధిలోనే తమతమ మొక్కుబడులను చెల్లించుకోవటం పరిపాటిగా వస్తోంది. తల్లి చల్లని సన్నిధిలో వివాహాలు, అన్నప్రాసన, ఊయలలో వేయటం వంటి శుభ కార్యక్రమాలను భక్తులు జరుపుకుని దీవెనలను పొందుతున్నారు.

కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా శ్రీ కొండలమ్మ..

కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా...కొండంత అండగా శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారు భక్తుల నమ్మకాన్ని చూరగొంటున్నారు. తల్లి చెంతకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుంటే కోరినంతనే ఆ కోర్కెలను తీర్చే కల్పతరువుగా ప్రసిద్ధి గాంచారు ఈ అమ్మవారు. కొండలమ్మ తల్లి తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచారు. కొండరాళ్లలో దొరకటం వలన ఆ తల్లిని కొండలమ్మ అనే పేరుతో భక్తులు పిలుస్తున్నారు. ఈ తల్లి మూలవిరాట్ విగ్రహం నేల మీదనే తల వరకే భక్తులకు దర్శనమిస్తారు. ఈ అమ్మవారి మహిమలతో తల్లి కీర్తి చాలా తక్కువ కాలంలోనే దశదిశలకు వ్యాపించింది. అమ్మవారి ఆలయానికి ప్రతి ఆదివారం కష్ణాజిల్లా నుంచే గాక ఇరు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి మొక్కుబడులు చెల్లిస్తున్నారు. ఆది, గురువారాల్లో 2530వేల మంది భక్తులు తల్లిని దర్శించుకుంటున్నారు. అమ్మవారు కొలువైన ప్రాంతం మచిలీపట్నంనూజివీడుకత్తిపాడు ప్రధాన రహదారి కావటంతో ఎవరు రోడ్డు వెంబడి వెళ్లినా





ఆమె దర్శనం కొరకు నిలుస్తున్నారు. వాహనాల్లోనే గాక నడిచి వెళ్లినా రాకపోకల్లో గుడి వద్ద ఆగి... అమ్మవారిని దర్శించుకోవాల్సిందే. మనసులో మాట అనుకున్నంతనే అవి తీరుస్తున్న అమ్మవారికి భక్తుల నుంచి తాకిడి నానాటికీ పెరిగిపోతుంది. సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు, రాజకీయ నేతలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు, రైతులు ఒక్క రంగమే కాదు అన్ని రంగాలకు చెందిన భక్తులు ఏం కోరుకుంటే అది అమ్మవారు తీరుస్తూ వారి నుంచి పూజలందుకుంటున్నారు. మొక్కుకున్న మొక్కుబడులను చెల్లించేందుకు భక్తులు పాల పొంగళ్లను పొంగించి తల్లికి సమర్పిస్తారు. కష్ణాజిల్లాలోనే శక్తి ఆలయాల్లో దేవాదాయ లెక్కల ప్రకారం ఆదాయంలో మూడవ స్థానంగా ఈ ఆలయం నమోదు కాబడింది. 2005లో ఈ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. తొలి ఆలయ మేనేజర్‌గా జక్కా ధర్మారాయుడిని నియమించారు. భక్తుల నుంచి ఏడాదికి కోట్లాది రూపాయల కానుకల రూపంలో ఆదాయం వస్తుంది. తొలుత కొండలమ్మ మూలవిరాట్‌ను దర్శించుకునే ఆలయం చిన్నదిగా ఉండేది. ఆ తర్వాత భారీ ఆలయాన్ని దేవాదాయ శాఖ వారు నిర్మించి అభివద్ధి చేయటం జరిగింది. అనివేటి మండపాన్ని నిర్మించారు. ఈ మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ విగ్రహానికే దసరా ఉత్సవాలకు దేవతా స్వరూపాలను అలంకరిస్తారు.

శోభాయమానంగా ఏటా నవరాత్రులు...

తల్లి సన్నిధిలో ఏటా దసరా నవరాత్రి మహోత్సవాలు శోభాయమానంగా జరుపబడుచున్నవి. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నిర్వహించే దుర్గాష్టమి కనకడప్పుల వాయిద్యాలు, బాణాసంచా, చిత్ర విచిత్ర వేషధారణలతో చుట్టుపక్కలున్న గ్రామాల్లో అమ్మవారి భారీ ఊరేగింపు కొనసాగుతుందని దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. 30వేల మంది భక్తులకు అన్నసమారాధన ఉంటుందని చెప్పారు. నవరాత్రుల్లో భక్తుల ఉల్లాసం కొరకు సాంస్కతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయన్నారు.

# జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి వేడుకలు





తూర్పుగోదావరి/ సీతానగరం/
అక్టోబర్ 09/ జనసముద్రం న్యూస్ :

స్థానిక మండలంలో మాజీ మంత్రివర్యులు, స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరీసా సెంటర్‌లో పెద్దపాటి రమేష్ బాబు (డాక్టర్ బాబు) ఆధ్వర్యంలో జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న కొండేపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, కో-కన్వీనర్ కరుటూరి హరిబాబు, పెందుర్తి దేవదాస్, కవల కృష్ణమూర్తి, ముదునూరి సురేష్ రాజు, మాజీ ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పిచ్చుకల విజయ్, చల్లమల్ల సుజీరావు, కాంద్రవు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న భక్తులకు విస్తత ఏర్పాట్లు...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి
సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో దర్శనానికి క్యూలైనుల్లో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంచినీటితో



పాటు అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి
సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గుడ్లవల్లేరు ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు పిలుపునిచ్చారు. మండలంలోని డోకిపర్రు జడ్పీ హైస్కూల్‌లోని విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఆయన పోక్సో చట్టం, మోటార్ వాహనాల చట్టం, వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ నిరోధక చట్టం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీనివాసరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కొమ రా.

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:

జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ కమిటీ సమన్వయకర్తగా నియమించబడిన ఎల్లటూరు శ్రీనివాసరాజుకు రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీకి సంబంధించి రాజంపేట పార్లమెంట్ పరిధిలో ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గ పరిధిలో విశేష సేవలు అందిస్తున్న శ్రీనివాసరాజు అతి స్వల్ప వ్యవధిలోనే, తన సేవా కార్యక్రమాలతో ప్రజలకు దూసుకెళ్లారని అన్నారు. శుక్రవారంస్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట పట్టణంలోనూ నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని గ్రామాల్లోనూ, నెలకొన్న సమస్యల పరిష్కారం పట్ల శ్రీనివాసరాజు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా ఇప్పటికే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణ ప్రాంతాల్లో సుమారు 15 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను మంజూరు చేయించి రహదారుల నిర్మాణా లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో రాజు ప్రజల మన్నన పొందడం జరిగిందన్నారు. దశాబ్దాల తరబడి మట్టి రోడ్లకు నోచుకోని అనేక గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం ద్వారా శ్రీనివాసరాజు ప్రజల ప్రశంసలను పొందడం గమనార్హం అన్నారు. ఆయన అందిస్తున్న ఈ సేవలను రాబోయే రోజుల్లో కూడా కొనసాగించాలని అందులో ఆయన విజయం సాధిస్తారని శ్రీనివాసరాజుకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. విలేకర్ల సమావేశంలో ఒంటిమిట్ట మండల టిడిపి మాజీ అధ్యక్షులు పామూరు సుబ్రహ్మణ్యం, మండల టిడిపి నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పాల్గొని తమ అభినందనలు తెలుపడం జరిగింది.



# దొరసానిపాడులో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/
అక్టోబర్ 9 / ద్వారకాతిరుమల

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో దొరసానిపాడు గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీల్లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. శుక్రవారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ ఛైర్మన్ పోలిన శ్రీనివాసరావు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దిపాటి రత్నాజీ, సీనియర్ నాయకులు పసుమర్తి శేఖర్, మాజీ ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, విభిన్న ప్రతిభావంతుల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు లక్కబత్తుల రమేష్, మండల ఐటీడీపీ అధ్యక్షుడు ఏపూరి కిషోర్, నాయకులు మిడత రామకృష్ణ, అల్లాడ గిరి, మద్దాల వెంకటేశ్వరరావు, లక్కబత్తుల రాజు, నరసయ్య, లక్కబత్తుల రాజేష్, గ్రామ జనసేన అధ్యక్షుడు మనోహర్, బీజేపీ నాయకులు శివరాజు, మిడత నాగు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# కొండలమ్మ సన్నిధిలో రూ.కోటితో కాలక్షేప మండపం.
## రేపు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ప్రారంభం



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ సన్నిధిలో రూ.కోటితో కాలక్షేప మండపాన్ని నిర్మించారు.

ఈ భవనాన్ని ఆదివారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు.

నిర్మించిన ఆ భవనాన్ని చైర్మన్ మోహన్‌తో పాటు ధర్మకర్తలు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, ముంగం ఆంజనేయులు, నూతులపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ పరిశీలించారు.

# ఏఐ బయోథెరప్యూటిక్స్‌పై అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ల ఆవిష్కరణ .

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.



ఏఐ ఆధారిత బయోథెరప్యూటిక్స్‌పై అంతర్జాతీయ సదస్సును గుడ్లవల్లేరులోని వి.వి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో అక్టోబర్ 12, 13 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను శుక్రవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆవిష్కరించారు.

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ప్రెసిషన్ బయోథెరప్యూటిక్స్: షేపింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ హెల్త్‌కేర్'కు సంబంధించిన ఈ సదస్సుకు కళాశాల దేశీయ,అంతర్జాతీయ స్థాయి నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు కలిపి సుమారు 600 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఈ అంతర్జాతీయ సదస్సుకు కోఆర్డినేటర్‌గా డా. బి. సత్యశ్రీ వ్యవహరిస్తున్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విభాగాధిపతులు డా. ఎస్.కె. అమీనాబీ, డా. పి. రవీష, డా. టి. ప్రశాంతి, డా. టి. బాలకష్ణ, డా. బి. సత్యశ్రీ, పాల్గొన్నారు. ఈ సదస్సు ఫార్మసీ విద్య, పరిశోధన, పరిశ్రమల మధ్య విజ్ఞాన మార్పిడికి ఒక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన కొమెర దుర్గారావు




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 9 :

మాచర్ల పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కాలేజీ క్రీడా మైదానం నందు మండవ రవి ఆధ్వర్యంలో జరిగిన మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్-17, రెంటచింతల వైస్ వెల్దుర్తి టీమ్స్, క్రికెట్ మ్యాచ్ కు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ముఖ్య అతిధిగా విచ్చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ రవి, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో బందోబస్తుకు ఏర్పాట్లు.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.09.



మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం నుంచి నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రులతో పాటు జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యే వచ్చే అవకాశం ఉందని దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు అన్నారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్న దసరా ఏర్పాట్లలో భాగంగా ఆయన ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబుతో పాటు పోలీసు బందోబస్తు నిర్వహించే ఏర్పాట్లపై చర్చించారు. అమ్మవారి సన్నిధిలో భక్తుల మానసికోల్లాసానికి నిర్వహించే సాంస్కృతిక ప్రదర్శనల వద్ద కావలసిన పోలీసు బందోబస్తుతో దుర్గాష్టమికి అంబరాన్నంటే సంబరాల్లో కావలసిన బందోబస్తుపై కూడా వారిరువురు చర్చించారు.

# కారంపూడి ఉర్దూ ఉన్నత పాఠశాలకు 100 ప్లేట్లు, 100 గ్లాసుల వితరణ

## విద్యార్థుల సౌకర్యార్థం దాత బి. శ్రీనివాసరావు సేవాభావం మంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రం



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, అక్టోబర్ 09:

కారంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) విద్యార్థుల భోజన సౌకర్యార్థం కర్నూలు జిల్లాకు చెందిన బి.శ్రీనివాసరావు 100 భోజన ప్లేట్లు, 100 గ్లాసులను పాఠశాలకు వితరణ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సహాయం అందించిన శ్రీనివాసరావు సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. శ్రీనివాసరావు చేసిన సేవకు గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆన్‌లైన్ ద్వారా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో శ్రీనివాసరావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జే.అనిల్ కుమార్, టి. రవికుమార్ పాల్గొన్నారు. పాఠశాలకు అందించిన సహాయానికి మండల విద్యాశాఖ తరఫున శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి డోనర్ యాప్ ద్వారా తమ వంతు సహకారం అందించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలేటి బిక్షమయ్య మాట్లాడుతూ, పాఠశాలకు సహాయం అందించే ప్రతి దాత పేరు డోనర్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలు అందుకున్న శ్రీనివాసరావు తన సేవలను భవిష్యత్తులోనూ పాఠశాలకు కొనసాగించాలని పాఠశాల తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోమిని బి., పాఠశాల సిబ్బంది షేక్ షాహిదాలీ, షేక్ రబ్బాని, షైక్ సత్తార్, అబ్దుల్ సుభాన్, పా మీద బేగం, మునీరా బేగం, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులకు
## ముప్పాళ్ళ నాగేశ్వరరావు విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 9:

1)అన్ని కేంద్రాలకు 10 గంటలలోపు వెళ్లి అధికారులను పరిచయం చేసుకోవాలి.

2)ఆయా మండలాలలో ఉన్న ఏజెంట్లు, కస్టమర్లు అందరికి ఫోన్ చేసి పిలిపించి బాండ్ల కలర్ జిరాక్స్ ఇవ్వటంలో సహకరించాలి.

3)ఇబ్బందులు, అనుకోని, ఊహించని సమస్యలు వస్తాయి. వాటిని రాసుకొని మాకు తెలియజేయాలి.

4)అన్ని చోట్ల ఇద్దరినీ ఉంచి, నోట్ బుక్ పెద్దది యిచ్చి వరస నెంబర్, పేరు, ఊరు లేక వార్డ్, ఎన్ని బాండ్లు, మొత్తం అమౌంట్, ఫోన్ నెంబర్ వరసగా కాలంలు కొట్టి రాయించండి.

5)అసలు ఇబ్బందులు చాలా ముందు, ముందు వస్తాయి. అందుకు మన దగ్గర మొత్తం డిపాజిటర్ల పేర్లు, ఫోన్ నెంబర్లు, అడ్రెస్సులు ఉండటం ఎంతో అవసరం.

6)ఇన్నేళ్లుగా వేలాదిమంది చాలా కష్ట పడ్డారు. పూర్తి న్యాయం జరిగే దాకా ఇంకా బాగా కష్టం చేద్దాము.



ముప్పాళ్ళ నాగేశ్వరరావు,
అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు.

7)భాద్యత లేనివారిని చూసి బాధపడవద్దు. భాద్యతగా భావించిన ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకో గలరు.

8)అంకిత భావంతో సాగిస్తున్న మన పోరాటం, సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, కుటుంబరావు , రవిశంకర్ అయ్యన్నార్, ఎస్పీ ఈశ్వర్ , ఇతర అధికారుల కృషి, సహకారం మరువలేనిది.

9,)ఆదినుండి నేటి వరకు అహర్నిశలు శ్రమిస్తున్న మన అసోసియేషన్ అగ్ర నేతలు తిరుపతిరావు, ఈవి నాయుడు, శేఖర్, మల్లిఖార్జున్ తదితరులు, జిల్లాలలో శ్రమిస్తున్న ముఖ్య నేతలకు పేరుపేరున అభినందనలు.

10),ఆస్తులు అమ్మటం, డిపాజిట్ల పంపిణి, స్థలాల పంపిణి లాంటి అత్యంత కీలక అంశాలు చాలాఉన్నాయి. మెలుకువ, భాద్యత అవసరం. చేసే వారే చేస్తున్నాము అని అనుకోకండి.కష్టపడి అందరకు న్యాయం చేయిద్దాము.

11),ఇంత కాలం అండగా నిలిచిన సిపిఐ, ఇతర పార్టీల నేతలందరికి ధన్యవాదములు చెప్పి వారి తొడ్పాటును కొనసాగునట్లు కోరుకుందాము.

12)సేకరణకేంద్రాలలోఅధికారులకుసహకరించండి . టైమ్ ఉంది. ఇబ్బందులు ఉంటే రాసి ఇవ్వండి. పరిష్కారం చేసుకుందాం అని ముప్పాళ్ళ నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు 34 శాతం పార్టీ పరంగా అవకాశం కల్పిస్తాం-మంత్రి నారాయణ.




- సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తాం.
- త్వరలోనే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్
- వైసీపీ హయాంలో ఎన్నికలు నిర్వహించక 23 మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు దూరం
- ఎన్నికలు జరిగితే 123 మున్సిపాలిటీల్లో కూటమి గెలుస్తుందనే భయంతోనే అడ్డంకులు: మంత్రి

నెల్లూరు, అక్టోబరు 9: జన సముద్రం జిల్లా ప్రతినిధి.

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, పార్టీ పరంగా బీసీలకు 34 శాతం అవకాశం కల్పించి మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుప్రీంకోర్టు తీర్పును పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్నారు.

శుక్రవారం నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు.

న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూనే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు పార్టీ పరంగా 34 శాతం అవకాశం ఇస్తామని పేర్కొన్నారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించే విషయంలో వైఎస్సార్‌సీపీ అన్యాయం చేసిందని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం వైఎస్సార్‌సీపీకి ఇష్టం లేదని నారాయణ ఆరోపించారు. ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో కూటమి విజయం సాధిస్తుందనే భయంతోనే ఎన్నికల ప్రక్రియకు అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. ఎస్ఐఆర్ ( ఎస్ అయ్యార్ ) అంశాన్ని సాకుగా చూపించి ఎన్నికలను నిలిపివేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. 16వ ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలకు అందకుండా చేయాలనే ప్రయత్నం చేశారని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో 23 మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రాని పరిస్థితి ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు.

అలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానికసంస్థలఎన్నికలునిర్వహించాలనిఆదేశించారని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి న్యాయస్థానం తాజా తీర్పును పరిశీలించి, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్తామని వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియకు కోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో త్వరలోనే నోటిఫికేషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్ణీత సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలన్నింటినీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించడం, స్థానిక సంస్థలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు అందేలా చూడటం, ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతుకు కన్నీళ్లే





-పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

-డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

-కేఎల్ఐ ద్వారా డిండి ప్రాజెక్టును రెండుసార్లు నింపిన ఘనత బీఆర్ఎస్‌దే

-నీళ్ల విషయంలో తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేస్తోంది

-నాగార్జునసాగర్‌కు నీళ్లు రాకుండా పోతిరెడ్డిపాడుకు నీటి తరలింపుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 09: డిండి :-

పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కామేపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించి,రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) ద్వారా డిండి ప్రాజెక్టును రెండుసార్లు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి, రైతుల పొలాలకు నీరందించేందుకు అనేక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగానికి ఇచ్చిన ప్రాధాన్యతను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదని విమర్శించారు.ప్రస్తుతం డిండి ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు చేతికొచ్చే కీలక సమయంలో నీరు అందక వరి పంటలు ఎండిపోతున్నాయని,రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి డిండి ప్రాజెక్టును కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా వెంటనే నింపి,ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోయి నష్టపోతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని రవీంద్ర కుమార్ ప్రశ్నించారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి బాధిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.నాగార్జునసాగర్‌కు నీరు అందని పరిస్థితుల్లో పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించడంపై తెలంగాణ ప్రభుత్వం సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ కోరారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అవసరమైన నీరు అందేలా చర్యలు తీసుకోవాలని,తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను పక్కనపెట్టి ఇతర ప్రాంతాలకునీటినితరలించడాన్నిఅంగీకరించబోమని స్పష్టం చేశారు.ఎవరి ఆదేశాలతో పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడి వద్ద రేవంత్ రెడ్డి లొంగిపోయి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.నీటి పంపకాల విషయంలో తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తెలంగాణలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేసిందని రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

డిండి ప్రాజెక్టును వెంటనే నింపి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని,ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం అందించాలని,సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డిండి మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,పీఏసీఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,డిండి పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు గిరమోని శ్రీను, సర్పంచులు మాల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,రాములు, రమావత్ వెంకట్రామ్,తండు వెంకటయ్య,గొడుగువెంకటయ్య,మాధవరంకొండల రావు,తండు శీను, తండు చంద్రయ్య,గదర్ శ్రీను,ఆయా గ్రామాల రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి,

**- యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**అక్టోబర్ 9, 2026:**

రాష్ట్రంలో వానాకాలం 2026 పంటల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వానాకాలం పంట, వర్షపాతం వివరాలు, వ్యవసాయ కార్యకలాపాలు, రానున్న యాసంగి 202627 సాగు ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, జల సంరక్షణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 2026 సెప్టెంబర్ 30 నాటికి సాధారణ వర్షపాతంతో పోలిస్తే 17 శాతం లోటు వర్షపాతం నమోదైందని, అక్టోబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వర్షపాత లోటు 99 శాతంగా ఉందని తెలిపారు. వానాకాలం 2026లో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి మొత్తం 1 కోటి 31 లక్షల 38 వేల 611 ఎకరాలలో సాగు నమోదు అయిందని, ఇందులో 57 లక్షల 4 వేల 059 ఎకరాలలో వరి, 48 లక్షల 43 వేల 606 ఎకరాలలో పత్తి, 5 లక్షల 92 వేల 472 ఎకరాలలో మొక్కజొన్న, 7 లక్షల 97 వేల 772 ఎకరాలలో పప్పుధాన్యాలు సాగు జరిగిందని తెలిపారు. కొన్ని జిల్లాలలో వర్షపాత లోటు కారణంగా పంటలు వాడిపోవడం, ఎండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను నిరంతరం పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి, వరి తదితర పంటలపై వర్షాభావ ప్రభావాన్ని అంచనా వేసి, రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రానున్న యాసంగి 202627 సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి 65 లక్షల 89 వేల 293 ఎకరాలలో అంచనా సాగు జరుగుతుందని, గత యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈసారి 29.3 శాతం తక్కువ సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయడం జరిగిందని తెలిపారు.





నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, సాగునీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో వరి సాగును నిరుత్సాహపరుస్తూ, ఆయా ప్రాంతాలకు అనువైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు ఐడీల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, వానాకాలం 2026 ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు తరచూ సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతు వేదికల ద్వారా రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించాలని తెలిపారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర త్రాగునీరు సరఫరా అందించేలా మిషన్ భగీరథ, సాగునీటి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాష్ట్రంలో త్రాగునీటి అవసరాల కోసం కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో 14, గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో 20 కలిపి మొత్తం 34 జలాశయాలను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ జలాశయాలలో త్రాగునీటి అవసరాలకు సరిపడా ఏడాది కాలానికి అవసరమైన ముడి నీటిని నిల్వ ఉంచేలా చర్యలు చేపట్టాలని, వాటిపై ఆధారపడిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు ఎగువ జలాశయాల్లోనూ తగిన నీటి నిల్వలు ఉండేలా చూడాలని సూచించారు. గ్రామాల్లోని చేతిపంపులు, నీటి సరఫరా పథకాలు, బహిరంగ బావులు సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, స్థానిక నీటి వనరులను పరిరక్షిస్తూ నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో విద్యుత్, సాగునీరు, ప్రజారోగ్య ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో త్రాగునీటి సరఫరా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలలో జలాశయాల డెడ్ స్టోరేజీ నుంచి నీటిని వినియోగించుకునేందుకు తాత్కాలిక పంపుల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది క్రియాశీల కూలీలు ఉన్న నేపథ్యంలో వి బి జి రామ్ జి పథకం క్రింద కూలీల సమీకరణను సమర్థవంతంగా చేపట్టి, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, అవసరమైన కూలీలను పనులలో భాగస్వాములను చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

తెలంగాణ జలసిరి కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మ్యాజిక్ సోక్‌పిట్ల నిర్మాణం, 50 వేల ఫామ్ పాండ్ల ఏర్పాటు, 12 వేల పెర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణం, 12 వేల బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణకు ఈ నిర్మాణాలు దోహదపడేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.

స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పని చేస్తున్న బోరు బావుల వద్ద సోక్‌పిట్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎండిపోయిన బోరు బావుల వద్ద భూగర్భ జలాల పునరుద్ధరణకు అనువైన రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

గ్రామాలలో నీటి సంరక్షణకు అవసరమైన నిర్మాణాలను గుర్తించి, వాటి ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, సాగునీటి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించడం, ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయడం, ప్రజలకు నిరంతరం త్రాగునీరు సరఫరా చేయడం, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడం, జల సంరక్షణ నిర్మాణాల లక్ష్యాలను సాధించడం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (మొబైల్ ద్వారా), మంచిర్యాల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన- పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram